WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 309 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

ఓట్ల కోసం జైభీమ్ నినాదాలు చేస్తోంది

అంబేడ్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది


రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్‌పై మోడీ ఫైర్



2

## టెట్ పరీక్షల్లో 83,711 మంది ఉత్తీర్ణత

రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలకు 2,05,278 మంది హాజరు




2

# సమస్యలుంటే... నేరుగా చెప్పండి

## స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి



- స్థానిక ఎన్నికల ఏకగ్రీవ బాధ్యత ఎమ్మెల్యేలదే
- బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి
- హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- సీఎల్పీ భేటీలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన ..మిగతా 2లో

## ఎమ్మెల్యేల డిన్నర్ సమావేశాలు... తప్పేమీ కాదు

పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు

బీజేపీని ప్రసన్నం చేసుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ పర్యటన

కులగణనపై సూర్యాపేటలో బహిరంగ సభ

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

2



## వీసీల నియామకంలో యూజీసీ పెత్తనం

విద్యార్థుల ప్రయోజనాలకు విఘాతం

ఎన్‌హెచ్ 365 ను పొడిగించాలని గడ్కరీకి కేటీఆర్ వినతి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు. కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ ..మిగతా 2లో

## అసెంబ్లీలో బాబుతో సమానంగా... మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి



కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి

కావాలనే వైసీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు

లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం లేదు

విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

అమరావతి ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్): కష్టాలు అందరికీ వస్తాయి, కానీ కష్టాలు తట్టుకుంటేనే ఇంకా రెట్టింపు మంచి రోజులు వస్తాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం సహా పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులపైనా కీలక ..మిగతా 2లో

## ఈనెల 12 నుంచి మినీ మేడారం జాతర

గుడి మెలిగె పండుగతో శ్రీకారం చుట్టిన పూజారులు

నాలుగు రోజులపాటు జాతర సంబురాలు

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు



హైదరాబాద్ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర ..మిగతా 2లో

## విద్యుత్ చార్జీలు పెరగనే వద్దు

పనితీరు మెరుగు పడకపోతే ఎవరినీ ఉపేక్షించను

- సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేయాలి
- జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మంత్రులకు సీఎం చంద్రబాబు సూచన




అమరావతి ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీల్కెతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ..మిగతా 2లో



## యూజీసీ నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి


ఆర్ఎస్ఎస్ భావజాల జొప్పించే ప్రయత్నం

డీఎంకే ఆందోళనలో రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని ..మిగతా 2లో

## కూటమి ప్రభుత్వంలో మంత్రుల పనితీరుకు ర్యాంకులు

ఫైలు క్లియరెన్స్‌లో మొదటి స్థానంలో ఫరూఖ్, చివరి స్థానం వాసంశెట్టి సుభాష్



అమరావతి ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్): కూటమి ప్రభుత్వ పాలనలో మంత్రుల పనితీరుపై ర్యాంకులను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు. డిసెంబర్ వరకూ ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రుల పనితీరు చదివి వినిపించారు. ఆరవ స్థానంలో తాను ఉన్నట్లు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఫైళ్లు వేగంగా క్లియర్ చేయాలని మంత్రులను ..మిగతా 2లో



2

## కాంగ్రెస్ పేరుతో బెదిరిస్తే సహించేది లేదు

కాంగ్రెస్ పార్టీ బీసీలదే అన్న తీన్మార్ మల్లన్న

నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని షోకాజ్ నోటీసు

రెడ్లపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు

## వలసదారులకు సంకెళ్లు అమెరికా విధానం

టాయిలెట్‌కు వెళ్లే సమయంలో వాటిని తొలగిస్తారు

రాజ్యసభలో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటన

వలసదారులకు బేడీలు వేశారని విపక్ష ఎంపీల ఆందోళన



న్యూఢిల్లీ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్ని ..మిగతా 2లో



## కొత్త ఆదాయ చట్టానికి ఆమోదం

2

ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టంలో మార్పులు

# టెట్ పరీక్షల్లో 83,711 మంది ఉత్తీర్ణత

హైదరాబాద్ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): రాష్ట్రంలో జనవరి 2 నుంచి జనవరి 20 వరకు 20 సెషన్స్‌లో టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా పరీక్షలకు 2,05,278 మంది హాజరయ్యారు. వీరిలో రెండు పేపర్లు కలిపి 83,711 (40.78 శాతం) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఇందులో పేపర్-1లో 69,476 మంది అభ్యర్థులకుగాను 41,327 (59.48 శాతం) మంది క్వాలిఫై అయ్యారు. ఇక పేపర్-2లో మ్యాథ్స్ అండ్ సైన్స్‌లో 69,390 మంది పరీక్షకు హాజరుకాగా 23,755 (34.24 శాతం) మంది అభ్యర్థులు అర్హత సాధించారు. సోషల్ స్టడీస్ పేపర్‌లో 66,412 మందికిగాను, 18,629 (28.205 %) మంది అర్హత సాధించారు. మొత్తానికి పేపర్-1, పేపర్-2 రెండూ కలిపి 2,05,278 మంది పరీక్షలకు హాజరుకాగా 83,711 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణలో టెట్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలతోపాటు ఫైనల్ ఆన్సర్ కీని విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్లు, సబ్జెక్టులవారీగా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్సర్ కీని అందుబాటులో ఉంచింది. ఆన్సర్ కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లు అందుబాటులో ఉన్నాయి. టెట్ పరీక్షలకు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీని పాఠశాల విద్యాశాఖ జనవరి 24న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి జనవరి 25 నుంచి 27న సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించింది. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను ఓసీలకు 90గా, బీసీలకు 75గా, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 60గా నిర్ణయించారు. తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్, పీజీ ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. త్వరలోనే దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ఫీజు ఇతర వివరాలతో కూడిన వివరణాత్మక నోటిఫికేషన్లను సంబంధిత సెట్ కన్వీనర్లు ప్రకటించనున్నారు. టీజీ ఎప్‌సెట్-2025 ఫిబ్రవరి 20న, పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల కానుంది.

## కూటమి ప్రభుత్వంలో మంత్రుల పనితీరుకు ర్యాంకులు

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు. ఫైలు క్లియరెన్స్‌లో మొదటి స్థానంలో ఫరూఖ్, చివరి స్థానం వాసంశెట్టి సుభాష్ ఉన్నారు ఫైళ్ల క్లియరెన్స్ పై ముఖ్యమంత్రి చదివి వినిపించిన మంత్రుల పేర్లు వరసగా ఒకటవ స్థానంలో మంత్రి ఫరూక్,రెండవ స్థానంలో కందుల దుర్గేష్ మూడవ స్థానంలో కొండపల్లి శ్రీనివాస్, నాలుగవ స్థానంలో నాదెండ్ల మనోహర్, ఐదవ స్థానంలో డోలా బాలవీరాంజనేయ స్వామి, ఆరవ స్థానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏడవ స్థానంలో సత్యకుమార్ యాదవ్, ఎనిమిదవ స్థానంలో నారా లోకేష్, 9 బీసీ జనార్ధన్ రెడ్డి, 10వ స్థానంలో పవన్ కళ్యాణ్, 11సవిత, 12 కొల్లు రవీంద్ర 13 గొట్టిపాటి రవికుమార్, 14 నారాయణ, 15,టీజీ భరత్, 16 వ స్థానంలో ఆనం రాం నారాయణ రెడ్డి 17 వ స్థానంలో అచ్చెన్నాయుడు 18 మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 19 గుమ్మిడి సంధ్యారాణి. 20వ స్థానంలో వంగలపూడి అనిత 21 అనగాని సత్యప్రసాద్. 22 నిమ్మల రామానాయుడు 23 కొలుసు పార్థసారథి 24వ స్థానంలో పయ్యావుల కేశవ్. 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు.

## విద్యుత్ చార్జీలు పెరగనే వద్దు

మొదటి పేజీ తరువాయి...

సూచించారు.కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలుపై మంత్రులతో చర్చించారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని సీఎం అన్నారు. అందరూ గేరు మార్చాలని సూచించారు. 'మొదటి ఆరు నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదు. ఇకపై ఎవరినీ ఉపేక్షించను. నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా తీసుకోవచ్చు. వాట్సప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తోంది. వివిధ పథకాల అమలు తీరుపై చేయిస్తోన్న సర్వేల్లో సానుకూల స్పందన వస్తోంది' అని అన్నారు. ఇకపై నాణ్యమైన, పోషక విలువలు కలిగి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ వివరించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకొచ్చిన మార్పులను లోకేశ్ ప్రస్తావించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారాన్ని లోకేశ్ కోరారు. ఈ పథకం అమలుకు అవసరమైన నాణ్యమైన పోషకాలు కలిగిన సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## కొత్త ఆదాయ చట్టానికి ఆమోదం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్): ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఉండబోతున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడిరచిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు, బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు. ఈ బిల్లులో సుదీర్ఘ వాక్యాలు ఎక్కడా ఉండబోవని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. కొత్తగా ఎలాంటి పన్నులు గానీ, అదనపు భారాలు గానీ ఉండబోవన్నారు. కేవలం న్యాయ కోవిదులకే కాకుండా సామాన్యులు సైతం సులువుగా అర్థం చేసుకునే విధంగా ఉండాలన్న సంకల్పంతో ఈ బిల్లును రూపొందిచినట్లు తెలిపారు.

# సమస్యలుంటే నేరుగా చెప్పండి

మొదటి పేజీ తరువాయి...

పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం, టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీసీల నియామకంలో యూజీసీ పెత్తనం

మొదటి పేజీ తరువాయి...



నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

## యూజీసీ నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

మొదటి పేజీ తరువాయి...

తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్సిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్సిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

## అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేడ్కర్‌ను ఓడిరచేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు..కాంగ్రెస్ బీఆర్ అంబేడ్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడిరది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు.

## కాంగ్రెస్ పేరుతో బెదిరిస్తే సహించేది లేదు

హైదరాబాద్ ఫిబ్రవరి 6(నిఘా న్యూస్): రెడ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల వరంగల్ లో జరిగిన బిసి సభలో మల్లన్న మాట్లాడుతూ రెడ్లపై తీవ్ర పదజాలంతో దూషించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, రెడ్డి సంఘాల నేతలు మల్లన్నపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని.. కాంగ్రెస్ పార్టీ, అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై కూడా మల్లన్న ఘాటుగానే విమర్శలు చేశారు. ఈ క్రమంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీ కోరింది. కులగణన నివేదికపై చేసిన వ్యాఖ్యలపై కూడా వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడిరచారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ క్రమంలో బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ఈ అంశంపై ప్రశ్నించని ఎమ్మెల్యేల పని ప్రజలే చూసుకుంటారని మల్లన్న వ్యాఖ్యానించారు. షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. తన చర్యలు పార్టీకి నష్టం కలిగించకూడదని వివరణ ఇవ్వాలని కోరింది. మల్లన్నకు ఇచ్చిన ఈ నోటీసులు, పార్టీ విధానాల అనుసరణ, వ్యక్తిగత అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారు. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం వంటి చర్యలను తప్పుగా ప్రస్తావించింది. ఈ క్రమంలో పార్టీ తక్షణం చర్య తీసుకొని, కార్యాచరణలపై సమీక్షను ప్రారంభించింది. మల్లన్న అయితే, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పు లేదని అంటున్నారు.

## వలసదారులకు సంకెళ్లు అమెరికా విధానం

మొదటి పేజీ తరువాయి...

దేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే పక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ.. ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించినదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఇలా ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు. దీనికి ముందు జైశంకర్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మరోవైపు, వలసదారుల భద్రత కోసం కేంద్రం కొత్త చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులు బుధవారం అమృత్‌సర్‌లో దిగారు. వారిని అమానవీయ పరిస్థితుల్లో తరలించారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధానితో విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇక ప్రతిపక్ష ఎంపీల నిరసనలతో ఉభయ సభల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. దిగువసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడిరది. ఈ అంశంపై మంత్రి పార్లమెంట్‌లో ప్రకటన చేయనున్నారు. అలాగే విదేశాల్లో ఉన్న భారత విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వలసదారులు వెనక్కి రావడంతో కేంద్రం వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉపాధి కోసం సురక్షితమైన, క్రమబద్ధమైన వలసలను ప్రోత్సహించేలా ఈ కొత్త చట్టంలో విధివిధానాలు ఉండనున్నట్లు సమాచారం. 'గతంలోనూ భారత వలసదారులను స్వదేశానికి తరలించారు. కానీ ఈవిధంగా మాత్రం జరగలేదని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. మన పౌరుల చేతికి బేడీలు వేయడం అవమానకరం' అని థరూర్ విమర్శలు చేశారు. భారత వలసదారులచేతులకు సంకెళ్లు.. కాళ్లకు గొలుసులు వేసి స్వదేశానికి పంపించినట్లు కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఇదికాస్తా రాజకీయ వివాదానికి దారితీసింది. ఈనేపథ్యంలో కేంద్రం దీనిపై స్పందించింది. ఆ ఫొటోల్లో ఉన్నది భారతీయులు కారని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ డిపార్ట్‌మెంట్ ఆ ఫొటోలపై నిజ నిర్ధరణ పక్రియ చేపట్టింది. అందులో అవి 'ఫేక్' అని తేలినట్లు పీఐబీ వెల్లడించింది.

## అసెంబ్లీలో బాబుతో సమానంగా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ నేతలపై చంద్రబాబు సర్కార్ తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు. అంతేకాదు, లిక్కర్ విషయంలో మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి, ఆయనకు మద్యానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం ద్వారా వైసీపీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ ఆరోపించారు. 'ఎవరైనా డబ్బులు ఎందుకు ఇస్తారు. మద్యం రేట్లు మేము పెంచామా, మద్యం బేసిక్ రేట్లు పెంచి సరఫరా తగ్గించినందుకు నాకు లంచాలు ఇస్తారా, రేట్లు పెంచి సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా, నాలాగా ఎందుకు చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారు.. నాకు డబ్బుపై వ్యామోహం లేదు.. అందుకే డీబీటీలో రెండున్నర లక్షల కోట్లు ఇచ్చాం.' అని వైఎస్ జగన్ తాను చేసిన పనులను చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ ప్రస్తావించారు. ముఖ్యంగా విజయసాయి రెడ్డి అంశాన్ని పేర్కొన్నారు. 'వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలి. ప్రలోభాలకు లొంగో భయపడో లేక రాజీపడో అటు పోతే, విశ్వసనీయత సంగతేంటి, రాజకీయాల్లో కష్టాలు ఉంటాయి. ఐదేళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుంది. విశ్వసనీయత ముఖ్యం. ఇది విజయసాయిరెడ్డికైనా మిగతా వార్కైనా వర్తిస్తుందని జగన్ అన్నారు. ఇక అసెంబ్లీకి రావడంపైనా జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వస్తే తమకు మాట్లాడే సమయం ఇస్తారా? అని జగన్ ప్రశ్నించారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం ఇస్తారో తమకూ అంతే సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే అసెంబ్లీకి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు. జగన్. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత జగన్ అసెంబ్లీ ముఖం చేసింది లేదు. వైసీపీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలుపొందడం. అసెంబ్లీలో అధికారపక్షాన్ని ఎదుర్కోలేమోననే భయంతో జగన్ అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాకుండా ఉండేందుకు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామంటూ మెలిక పెట్టి కూర్చున్నారు జగన్. వాస్తవానికి ఆయన పార్టీ గెలిచిన ఎమ్మెల్యేల లెక్క ప్రచారం అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదు. అయినప్పటికీ తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్ కోరడం.రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

## ఎమ్మెల్యేల డిన్నర్ సమావేశాలు... తప్పేమీ కాదు

హైదరాబాద్ ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్): కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. 'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని, రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని, ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటీఆర్ ఢల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## ఈనెల 12 నుంచి మినీ మేడారం జాతర

మొదటి పేజీ తరువాయి...

జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడిరచారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళ్లల్లో డోలీలతో కొలుపును నిర్వహిస్తారు.

# రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

## ఉప్పల్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు

**ఉప్పల్, జనవరి 6 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. 30 ఏళ్లుగా సాధ్యం కాని వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి ఏడాదిలోనే పరిష్కారం చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి దళితుల పక్షపాతిగా ఉంటూ వస్తుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపడం పట్ల హర్షిస్తూ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాల మాదిగ జాతి ఆశను ఆకాంక్షను, కలను సాకారం చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకొని ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపి మాదిగజాతి ఔన్నత్యాన్ని పెంచి జాతి ఆకాంక్షలను నెరవేరుస్తున్న బాహుబలి సాహస వీరుడు రేవంత్ రెడ్డి అన్నారు. బిల్లుకు మొదటి నుండి కర్త, కర్మ క్రియ, ప్రధాన భూమిక పోషించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర



రాజనర్సింహ, క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ మాదిగ సమాజం, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, మహంకాళి దేవాలయ చైర్మన్ నాచారం గుంటుక కృష్ణ రెడ్డి,సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఎస్ సి సెల్ కోర్డినేటర్ ఎహె. ఆర్. మోహన్, వసునూరి ప్రకాష్ రెడ్డి,ఎస్ సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,మహిళా అధ్యకురాలు అమరేశ్వరి ,డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,గన్నరం విజయ్ కుమార్, బండారం శ్రీకాంత్ గౌడ్,ఎం రాజేష్,తుమ్మల దేవి రెడ్డి,అన్వార్ పాషా,సల్ల ప్రభాకర్ రెడ్డి,అఫ్జల్ భాయ్,బోడిగే మల్లేష్, చిన్న చంద్రశేఖర్ రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి,అల్వల భాస్కర్,ప్రశాంత్ రెడ్డి,జనగాం రామకృష్ణ,నవీన్ కుమార్,గందు భాస్కర్ రెడ్డి,మోహన్ నాయక్, వెంకటేష్ సేటు, నవీన్ యాదవ్, కుమార్, రాంచేందర్, నాగూర్ బాషా, పీరంబీ, మల్లికార్జున్, సందీప్ భూషణ్, సందీప్,పంతులూరి భాస్కర్,ఎస్ సి సెల్ పస్తం శ్రీరాములు, తూర్పటి జంగయ్య, పస్తం శ్రవణ్,జలీల్ పాషా, నూతలకంటి రాజు, దేవాలయ ధర్మకర్త పూర్ణిమ ,బొల్లం నరేష్, చిల్కా నరేష్, సుజాత, ఏర్పుల బాలరాజ్,అబ్రహం, చందు నాయక్, మునీర్, రాజశేఖర్ కృష్ణా రెడ్డి,రజియా సుల్తానా, అజీమ్,గద్ద క్రాంతి,బండారం రఘు,శ్రీనివాస్ రెడ్డి,షర్ఫుద్దీన్,షాహిద్,జాఫర్,గణేష్ నాయక్, వాసు నాయక్, డివిజన్ జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర నాయక్, చింతల బాబు, విశాల్ కుమార్, శంకర్, జావిద్, షబ్బీర్,అర్జున్, కృష్ణ,రాఘవేంద్ర ప్రసాద్, సాయి కిరణ్, ధర్మరాజు, మహేందర్ కొంపల్లి బాలరాజ్, మహేందర్, కిరణ్ రాజేష్,గణేష్ శంకర్ భరత్,డేవిడ్, రమేష్, గీత, బండారు జ్యోతి, పంతులూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## పదవి విరమణ చేసిన సంఘ మిత్రకు ఘన సన్మానం



**చంద్రగిరి, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం బైనిపల్లి పంచాయతీకి చెందిన సంఘమిత్ర ఎం.జయమ్మ పదవీ విరమణ సందర్భంగా ఏ.పి.ఎం రామ్మోహన్ సూచనల మేర గురువారం బైనపల్లిలో సమావేశం నిర్వహించారు. వెలుగు సి.సి వెంకటముని ఆధ్వర్యంలో సంఘమిత్రాలు, సభ్యులు కలిసి సంఘమిత్ర ఎం.జయమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తినే దైవంగా భావించి రెండు వందల రూపాయల వేతనం నుండి క్రమశిక్షణతో కష్టపడి ఇప్పటివరకు పని చేసిందని తెలియజేశారు.ఆమె సేవలను గుర్తించి వారికి ఈ చిరు సత్కారం చేస్తున్నామని పేర్కొన్నారు. సంఘమిత్ర పెద్ద బైనపల్లికి చెందిన ఎం.జయమ్మ పదవీ విరమణ విషయం తెలియగానే వెలుగు అధికారులు, సంఘమిత్రాలు,సభ్యులు కలిసి ఆమెకు పూలమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ వద్ద...

### ట్రాఫిక్ సిగ్నల్-జీబ్రా క్రాసింగ్' ఏర్పాటు చేయండి

### ప్రభుత్వానికి వీఎన్ఆర్ చారీటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ వల్లం విజ్ఞప్తి



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** బోయిన్‌పల్లిలోని ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ దగ్గర జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని వీఎన్ఆర్ చారీటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ వల్లం గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై త్వరలో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ లను కలసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఉదయం, వందలాది మంది పిల్లలు, ఉద్యోగస్థులు ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ నుండి అవతలి వైపుకు రోడ్డు దాటుతున్నారని, కానీ ఇక్కడ జీబ్రా క్రాసింగ్ లేక పోవడంతో వేగంగా వెళ్లే వాహనాల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు, ఉద్యోగస్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం వల్ల గణనీయంగా ప్రమాదాలు తగ్గి, పాదచారులకు సురక్షితమైన వాతావరణం లభిస్తుందన్నారు.

## తొట్టంబేడు పాఠశాలకు ఫర్నిచర్ అందజేత



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నగరంలో ఉన్న ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ లిమిటెడ్ ముంబై వారు సి ఎస్ ఆర్ ప్రోగ్రాం ద్వారా పాఠశాలకు అవసరమైన దాదాపు ఒక్క లక్ష యాభైవేల విలువచేసే కుర్చీలు, టేబుల్స్, బీరువాలు వాటరు ఆర్వో సిస్టం విద్యార్థులకు అవసరమైన అట్టలు, జామెంట్రీ బాక్సులు, సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సంస్థ ఇండియాలో ఏడు రాష్ట్రాలలో హౌసింగ్ లోన్ ద్వారా పేద ప్రజల రుణ బాధలను తీరుస్తూ, సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది. సంస్థ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రవల్కర్, మోహన్, మురళి, శివ, ముఖ్య అతిథి తొట్టంబేడుఎంపీడీవో సురేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో దాత శ్రీకాంత్ రావల్కర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మెరుగ్గా రాణించిఉన్నతమైనటువంటిస్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవయ్య, స్రవంతి, గీత పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సరస్వతి మాత నవరాత్రులు



**మల్లాపూర్, జనవరి 6 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ కాలనీ లో శ్రీ సరస్వతి పూజా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతి మాతా నవరాత్రుల వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి జరిగిన నిమ్మర్జన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిశక్తి స్వరూపాల్లో సరస్వతి మూడో శక్తి రూపమని సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవత, ఈ తల్లిని ఆరాధించడం వలన బుద్ధి, వికాసం, విద్యాలాభం కలుగుతాయని పేర్కొన్నారు.

# ప్రతి కాలనీలో ఉద్యానవనం: కార్పొరేటర్ గీత

**చిలుకానగర్, జనవరి 6 (నిఘా న్యూస్):** ఎల్బీనగర్ జోన్ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అన్నపూర్ణ ని కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతను శాలువాతో సత్కరించారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణతో కలిసి డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీ, బాలాజీ ఎన్క్లేవ్,విశాతత్ ఎన్క్లేవ్, అజ్మత్ నగర్ పార్కులను సందర్శించి పార్కుల అభివృద్ధి, సుందరీకరణకు కొత్త ప్రతిపాదనను చేయాలని కోరుతూ పలు కాలనీలో బెంచీలు, గజబోలు, కాలనీవాసులు పార్కులో తిరగడానికి వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ లు, పిల్లలు ఆట పరికరాలను, వయో వృద్ధులకు పార్కులలో ఇండోర్ ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కాలనీలో పార్కులకు కేటాయించిన స్థలాలలో పార్కుల అభివృద్ధి, మెయింటెనెన్స్ తప్పనిసరిగా చేసే విధంగా హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ ని కోరడం జరిగింది. డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ తన వెంబడి ఉన్న హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది నరసింహారావు, నర్సింగ్ రావు లకు కార్పొరేటర్ కోరిన విధంగా పార్కులకు నూతన ప్రతిపాదనలు తయారు చేసి వెంటనే మంజూరు కోసం పెట్టాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,



శ్యామ్, బాలాజీ ఎంక్లేవ్ సలహాదారులు వేణుగోపాల్ రెడ్డి, అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, అతిశేశి రాథోడ్, యాకూబ్ రెడ్డి, సభ్యులు ఓంకార్ సింగ్ ,కెనడే, నారాయణరావు, శ్రీనివాస చారి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ అన్వేష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే సబితారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు సామ్యూల్ రాజ్ పాల్గొన్నారు.

-పహాడీషరీఫ్, ఫిబ్రవరి 6(నిఘా న్యూస్):

# దేవాలయ బోర్డులపై ప్రైవేట్ వ్యాపారస్తుల ఫ్లెక్సీలు

### వెంటనే తొలగించాలని ఈవోకు ఫిర్యాదు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి టెంపుల్ ఈవోను కలిసి గుడికి సంబందించిన హోర్డింగ్ లపై బిజినెస్ ఫ్లెక్సీ లను తొలగించాలని స్థానిక యువత ఫిర్యాదు చేశారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం, కదూరు క్రాస్ జంక్షన్ వద్ద శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటాలు, సేవలు పూజల వివరాలతో కూడిన ప్రకటన బోర్డును ఏర్పాటు చేసినట్లు దేవాలయ ఈవోకు ఫిర్యాదు చేశారు. చందన షాపింగ్ మాల్. స్వామివారి ఫ్లెక్సీలపై సూళ్లూరుపేట అధికారులు, ఇతర ప్రైవేటు వ్యక్తులు తమ ప్రకటనల ఫ్లెక్సీలను అతికించారు. శ్రీకాళహస్తి రేణిగుంట హైవేపై కూడా ఇది గమనించబడింది. రైల్వే స్టేషన్ సమీపంలోని శ్రీకాళహస్తి –



నాయుడుపేట హైవే సమీపంలోని దేవస్థానం ఫ్లెక్సీలపై కొన్ని ప్రైవేట్ ఫ్లెక్సీలు కూడా ఉన్నాయి. కావున, సంబంధిత వ్యక్తులకు దిశానిర్దేశం చేయాలని, పలు ప్రదేశాలలో ఆలయ బ్యానర్లపై ఉన్న ప్రైవేట్ ఫ్లెక్సీలను వీలైనంత త్వరగా తొలగించాలని, భవిష్యత్తులో ఇటువంటి వాటిని నివారించేందుకు తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని/భారీ జరిమానాలు విధించాలని కోరడం జరిగింది. తదుపరి శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల వివరాలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. తద్వారా భక్తులు సులభంగా షెడ్యూల్ గురించి తెలుసుకునేందుకు ఆలయాన్ని సందర్శించడానికి వీలు కల్పిస్తుంది. శ్రీకాళహస్తి టెంపుల్ ఈవో సానుకూలంగా స్పందించి తక్షణమే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. కాపు సంక్షేమ సేన మాజీ నాయకులు పసుపులేటి నవీన్ కుమార్, భారత్ ఆర్గనైజేషన్ ఆఫ్ సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ శ్రీపురం సుధాకర్, సాగి సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

### సమస్యలు ఉంటే చెప్పండని విజ్ఞప్తి



**హయత్ నగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** డివిజన్ పరిధి అభివృద్ధి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. డివిజన్ లోని గాయత్రి నగర్ కాలనీలో జరుగుతున్న నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులతో కలిసి కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమకు తెలియజేయాలని దశల వారీగా కాలనీలోని సమస్యలన్నిటిని దశల వారీగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో రహదారి భద్రత కోసం ప్రత్యేక చర్యలు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం నేషనల్ హైవే -167 మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై మక్తల్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, ఏ ఈ ఆర్ అండ్ బి అభిషేక్ రెడ్డి, కాంట్రాక్టర్ మధు వర్మ లతో కలిసి జక్లేర్ చౌరస్తా నుండి కాచ్ వార్ గ్రామ రోడ్డు, మంతన్ గోడ్ క్రాస్ రోడ్, దండు క్రాస్ రోడ్, నల్లజానమ్మ టెంపుల్, మక్తల్ బస్టాండ్ చౌరస్తా, కన్యక పరమేశ్వరి దేవాలయం క్రాస్ రోడ్, దాసరపల్లి క్రాస్ రోడ్ వరకు మొత్తం రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్స్ ప్రోన్ ఏరియాస్ ను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ని, రోడ్డు మలుపుల దగ్గర, క్రాస్ రోడ్స్ వద్ద, గ్రామాల నుండి ప్రధాన రహదారికి కలిసే చోట ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు



జరిగే అవకాశం ఉందని సిఐ చంద్ర శేఖర్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు ఎస్పీ కి తెలిపారు. నేషనల్ హైవే మరికల్ నుండి కృష్ణ 54 కిలోమీటర్ల వరకు గ్రామాల నుండి ప్రధాన రహదారిపైకి వచ్చే ప్రతి రోడ్డు మార్గాన స్పీడ్ బ్రేకర్లు లేని చోట వేయించాలని, వాటికి వైట్ పెయింట్ తో కలర్స్ వేయించాలని ఎస్పీ సూచించారు. నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రధాన చౌరస్తాల్లో బ్యారికేట్స్ ఏర్పాటు చేయాలని, స్పీడ్ నియంత్రణ కోసం స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయాలని, మలుపుల దగ్గర రేడియం స్టిక్కర్స్ తో బోర్డ్స్ వేయించాలని హైవే అధికారులకు తెలిపారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిచి ఉండడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున హైవే పెట్రోల్ వాహనాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని మిగతా వాహనాలకు ఏలాంటి ఆటంకాలు లేకుండా విజిబుల్ పోలీసింగ్ గా ఉండి విధులు నిర్వర్తించాలని పోలీసులకు తెలిపారు.

## డొక్కా సీతమ్మ స్పూర్తితో.. 30 వారాలు పూర్తి చేసుకున్న అన్నదానం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 30 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, వెంకటరమణ యాదవ్,లక్ష్మణ్, శీను, గిరీష్ కుమార్, హేమంత్ కుమార్, ప్రదీప్ కుమార్, మనీ,ముని చంద్ర, వెంకటేష్, ఓంకార్, ప్రభాకర్, హనుమంత్, నాగార్జున, చందు, హరికృష్ణ, వెంకటేష్, ప్రతాప్ యాదవ్, వెంకటయ్య, కల్లిపూడి వెంకటేష్. వీర మహిళలు, శారద, గాయత్రి, బత్తేమ్మ, సుబ్బమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# చెత్త కుప్పలుగా మారుతున్న కాలనీ రోడ్లు

### పట్టించుకోని జిహెచ్ఎంసి, పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**హయత్ నగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** సంవత్సరాలు గడుస్తున్నా. ప్రభుత్వాలు మారినా ఎల్బీనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 3 మున్సిపల్ అధికారుల తీరులో మార్పు కనిపించడం లేదంటున్న పలు కాలనీల వాసులు. హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి క్రమంలో నూతన కాలనీలు ఏర్పడుతున్నా టాక్స్ పేయర్స్ గా మాత్రమే అధికారులకు కనిపిస్తున్నాం అంటూ తమ గోడును వెళ్లబుచ్చుకుంటున్న కాలనీ ప్రజలు. స్థానిక కార్పోరేటర్ కళ్లెం నవజీవన్ తో తమ బాధను వ్యక్తపరుస్తున్న కాలనీ సంఘం నాయకులు ప్రజలు. ఈ కంపు వాసన తండ్లాటంతా హయత్ నగర్ డివిజన్ లోని సూర్య నగర్ కాలనీ ఫేస్-1 లోని ప్రజలదే. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీని



సందర్శించిన కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ భూగర్భ డ్రైనేజీ అభివృద్ధికి సరిపడా పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో తరచూ డ్రైనేజీ పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ కాలనీవాసులు ఇబ్బందులకు గురికావడమే కాకుండా అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తపరిచారు. సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం సంబంధిత జలమండలి అధికారులతో కలిసి సూర్య నగర్ కాలనీ ఫేస్-1 లోని భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిశీలించి వారు వెంటనే కాలనీవాసులకు మరల ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప జలమండలి మేనేజర్ రాజు సూపర్వైజర్ బాలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామ మహేందర్ రెడ్డి కి సన్మానం



**మహేశ్వరం, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన సామ మహేందర్ రెడ్డిని కందుకూర్ మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి కలిసి సన్మానించారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన లంకాల దీపక్ రెడ్డిని గురువారం ఆ పార్టీ జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. బిజెపి సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖాజా, కార్యవర్గ సభ్యులు కే.రామచందర్, తవిటి వెంకటేష్ ముదిరాజ్, బీజేవైఎం నాయకుడు కాంచనపల్లి సునీల్ కుమార్ తదితరులు దీపక్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

*-అంబర్ పేట, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):*

## రక్తదానం ప్రతి ఒక్కరి బాధ్యత



**కోరుట్ల, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** రక్తదానం, ప్రాణదానం ఒక్కటే ఆపదలో ఉన్న వ్యక్తికి ఆదుకునేది రక్తం ఒక్కటే అదే సకాలంలో అందితే మనిషి ప్రాణాపాయం నుంచి బయటపడతాడు. ఏ మాత్రం ఆలస్యం జరిగినా నిండు ప్రాణాలు అగమ్య గోచరంగా తయారవుతుంది. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ వైద్యులు, ప్రభుత్వాలు చెబుతూ ఉంటాయి. చాలామంది రక్తదానం చేయడానికి వెనకాడుతూ ఉంటారు. ముఖ్యంగా అరుదైన 'ఓ' బ్లడ్ గ్రూప్ రక్తమున్నవారు అస్సలు దానం చేయరు.వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కోరుట్ల న్యూ లైఫ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సిరికొండ గ్రామానికి చెందిన పేసెంట్ ఎల్ల అరుణ శస్త్ర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉందని రక్తం ఎక్కించాలని డాక్టర్లు చెప్పారు. దీంతో మహిళ కుటుంబీకులు తమకు తెలిసిన వారి సహకారంతో సోషల్ మీడియాలో తెలుపగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన తోపారపు నర్సయ్య వెంటనే స్పందించి రక్తదానం చేసాడు.ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం బాధ్యతగా భావించాలని సూచించాడు.రక్తదానం చేసిన తోపారపు నరసయ్యను మహిళ కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామంలోని నాయకులు,యువత అభినందించారు.

## ఇద్దరు రైతులకు ఒకటి చొప్పున 23 బోర్లు

### ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్



**నారాయణపేట, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామంలో దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తున్నదని ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్ గత ప్రభుత్వం భూమిలేని 50 మంది దళితులకు అందజేసిన 150 ఎక రాల్లో ఉచిత బోర్లు డ్రిల్ చేసే కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం చేపట్టింది. ఇద్దరు రైతులకు కలిసి ఒకటి చొప్పున మొత్తం 23 బోర్లను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు దగ్గరుండి డ్రిల్ చేస్తుండగా ఆనంద్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటికి గాను ప్రభుత్వం రూ. 19 లక్షలను మంజూరు చేసింది. ఇవి కేవలం బోర్ల డ్రిల్లిం గ్కు మాత్రమే వెచ్చిస్తున్నారు. తర్వాత విద్యుత్ శాఖ ద్వారా అంచనాలు వేయించి విద్యుత్ సరఫరా, మోటార్లు అందజే యనున్నట్లు పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్సీ కార్పొరే షన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి, బి.అశోక్ బాబు,నరేష్. ప్రదీప్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నెలసరి జాగ్రత్తలపై బాలికలకు అవగాహన



**విద్యానగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ని రాంచంద్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినులకు నెలసరి సమయంలో తీసుకోవలసిన ఆహారము,జాగ్రత్తలు తెలియచేస్తు శానిటరి నాప్కిన్స్ ను లలిత,పద్మ,పద్మజల సహకారంతో అందచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత నాలుగు సంవత్సరాలుగా శానిటరి నాప్కిన్స్ ను ఇప్పటివరకు దాదాపు 1500 కు పైగా పిల్లలకు అందచేసినట్లు సంస్థ అధ్యక్షురాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుప్రియ,మధురిమ, తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి స్కూల్స్.. ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్స్ ఫెస్ట్-2025





### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు

**రామంతపూర్, జనవరి 6 (నిఘా న్యూస్):** రామంతపూర్ జవహర్ లాల్ నెహ్రూ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 6 ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్స్ ఫెస్ట్ - సత్య సాయి వివర్ధన్ -2025ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిగోవర్ధన్, వెంకట్ రాజ్, ఆవుల సుధాకర్ లు హాజరయ్యారు. సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ ఫేస్ట్ ను జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ ఎంపీ.వి.హనుమంతరావు ప్రారంభించారు. అనంతరం చైర్మన్ గడ్డం సాయి కిరణ్ ఉప్పల్ ఘనంగా అతిధులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా విద్యారంగంలో రాణిస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ప్రసాదించిన చైర్మన్ గడ్డం సాయికిరణ్ ని అభినందించడం జరిగింది. అంచలంచెలుగా ఎదుగుతూ సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ని ఏర్పాటు చేసి విద్యార్థులకు బంగారు బాట వేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించవలసిన విషయమని అలాగే విద్య చదువుతోపాటు క్రీడా రంగాల్లో కూడా రాణించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రతినిధి వెంకట సాయి, విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నాలాపై బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

### మిగిలిన రెండు వంతెనలు త్వరలో పూర్తి చేస్తాం: శాంతి



**నాచారం, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్లో పెద్దనాలపై మొత్తం 8 వంతెనలు ఉన్నాయి. అన్ని వంతెనలు దాదాపు 30 సంవత్సరాల కంటే ముందు నిర్మించినవే కాబట్టి అన్ని వంతెనలు నాలా ప్రవాహానికి అనుగుణంగా పెద్దవిగా లేక పోవడంతో నాచారంలో చిన్న వర్షం వచ్చినా లోతట్టు ప్రాంతాల నీళ్లు వచ్చి ఇబ్బందికరంగా మారింది. అలాంటిది ఆరు వంతెనలు ఇదివరకే నిర్మించడం జరిగింది. మిగిలిన రెండు వంతెనలు ఒకటి పోచమ్మ టెంపుల్ అంబేద్కర్ నగర్, కార్తికేయ నగర్ మధ్యలో ఉన్నది అది దాదాపుగా పూర్తి కావచ్చింది. రెండవ వంతెన భవాని నగర్ నుండి నాచారంకు వెళ్లే దారిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నున్న వంతెన ఈ వంతెన నిర్మాణానికి 94 లక్షల నిధులు ఇదివరకే కార్పొరేటర్ మంజూరు చేయించడం జరిగింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వంతెన అలైన్మెంట్ ను గురువారం కార్పోరేటర్ శాంతి, ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ నాగేందర్, డి ఈ బాలకృష్ణతో కలిసి పర్యవేక్షించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పది మీటర్ల విశాలమైన వంతెన నిర్మించనున్నట్టు కార్పోరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, దాసరి కర్ణ, నర్సింగ్ రావు, భాను, అశోక్, హరి ప్రసాద్, రెబల్ రాజు, షేక్ రఫీక్, ఈశ్వర్, కెప్టెన్, దానం, కృష్ణ, మోహన్ రెడ్డి, నాగరాజు, హరిబాబు, సావిత్రి వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణతో పాటు కుట్టు మిషన్ అందజేత




### మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చు

**నారాయణపేట, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** మహిళలు స్వశక్తితో స్వయం ఉపాధి పొందవచ్చని ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం ఉట్కూరు మండలం పెద్ద జట్రం రైతు వేదికలో షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ సంయుక్త ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పొందడంపై మహిళలకు మూడు నెలల ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని న్యాక్ డైరెక్టర్ రాజిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ నైపుణ్యం రాష్ట్రమంతా ఇస్తున్నట్లు తెలిపారు. ఇంతవరకు 11 వేల మంది శిక్షణ పొంది 9 వేలమంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. శిక్షణ కొరకు ఇంతవరకు 120 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. వివిధ రంగాల ద్వారా ఒప్పందం చేసుకుని శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో 20 శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధిలో అభివృద్ధి సాధించారని తెలిపారు. మహిళలకు నారాయణపేట జిల్లాలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందజేసి అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు. వారు పాఠశాలలు హాస్టల్స్ యూనిఫామ్ కుట్టడానికి కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్డర్లు పొంది పని ప్రారంభించి ఉపాధి పొందవచ్చు అన్నారు. న్యాక్ డైరెక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నాక్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 35 మంది మహిళలకు 90 రోజులపాటు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. దేశంలో అనేక సంస్థలు నాక్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకొని ఉద్యోగాలు పొందుతున్నాయని తెలిపారు. జెసిబి ఆపరేటర్ కన్స్ట్రక్షన్స్ సూపర్వైజర్ ల్యాండ్ సర్వే ట్రైనింగ్ ఆడపిల్లలకు స్వయం ఉపాధి రంగం తదితర వాటిపై 20వేల మందికి ఇంతవరకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ఈజిఎం డిఆర్డిఓ లాంటి సంస్థలు వారి సౌజన్యంతో ఇతర ప్రైవేటు సంస్థలు కూడా శిక్షణ తీసుకుని వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ. డి.ఎస్సీ కార్పొరేషన్ అబ్దుల్ కలీల్, డి పి ఆర్ ఓ రషీద్, మండల్ స్పెషల్ ఆఫీసర్ ఉమాపతి, ఎడి నాక్ శివశంకర్, కోఆర్డినేటర్ హాజమ్మ, మాజీ సర్పంచ్ శైలు గౌడ్, అశోక్ బాబు, కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో నిర్బంధ పన్నుల వసూళ్లు ఆపాలి

- మున్సిపాలిటీ పేరుతో వీలీన గ్రామాల పేదలకు పన్నుల భారం తగ్గించాలి
- సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్
- వైరా మున్సిపల్ కమీషనర్ వేణుకు వినతి



**వైరా, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** వైరా చుట్టు ప్రక్కల ఉన్న ఐదు గ్రామాలు లాలాపురం, పల్లిపాడు, దుద్దెపూడి, సోమవారం గండగలపాడు గ్రామాలను మున్సిపాలిటీ పేరుతో వైరాలో కలపడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు పన్నుల భారం తప్పా, అదనంగా వచ్చిన ప్రయోజనం ఏమీ లేదని, కొత్తగా ఏర్పాటు అయిన మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేయాల్సిందిపోయి ప్రజలపై పన్నుల భారం మోపటం సరైన పద్ధతి కాదని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ విమర్శించారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఇంటి పన్నుల భారం తగ్గించాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను గురించి ఆలోచించకుండా రాజకీయాల కోసం పాలకులు చూస్తున్నారని, ఇంటి గదులు, ఇంటి నిర్మాణ వైశాల్యంతో పని లేకుండా రెండు గదులు ఉన్న చిన్న, చిన్న ఇండ్లకు కూడా వేల రూపాయలు ఇంటి పన్ను వసూళ్ళ చేస్తున్నారని విమర్శించారు. పార్టీ ఆధ్వర్యంలో గతంలో నిరసన వ్యక్తం చేసినప్పుడు మున్సిపాలిటీ అధికారులు సర్వే చేసి ఇంటి పన్నులను తగ్గించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పి మళ్ళీ పాత పద్ధతిలో ఇంటి పన్ను వసూలు చేయటం సమంజసం కాదన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న అంతర్గత రోడ్లు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, అలాగే ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, కెవిసియం కళాశాల వెనుక ఏరియాలో వీది లైట్లు ఎర్పాటు చేయాలని, రాజశేఖర్ నగర్ రోడ్డు వెడల్పు పేరుతో స్థానికులు ఇంటి నిర్మాణం కూల్చడం ఆపాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వెంటనే స్పందించి మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ కమీషనర్ వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు మచ్చా మణి, పారుపల్లి కృష్ణారావు, మల్లేంపాటి రామారావు, కొంగర సుధాకర్, ఎస్.కే నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తం, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, రుద్రాక్షుల నరశింహాచారి, పాపగంటి రాంబాబు, పాసంగులపాటి చలపతిరావు, మచ్చా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లోని ఓల్డ్ ఏజ్ హెూం లైన్ లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ నల్లాలలో లో ప్రెషర్ తో నీరు సరఫరా అవుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ జలమండలి అధికారులకు సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు మధు, పార్వతి, చిట్టక్క, మంగమ్మ,కమలమ్మ, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):*

## నులి పురుగుల నివారణను పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్





**వికారాబాద్ ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** ఈనెల ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.వెంకటరమణ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారుల సమన్వయం నిమిత్తం జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఉండి నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రల ప్రాముఖ్యతను వివరించారు. ఒకటో సంవత్సరం నుండి 19వ సంవత్సరం పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షునిగా కూర సంతోష్ నియామకం



**ముస్తాబాద్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సభ్యులంతా ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షుడిగా కూర సంతోష్ ప్రధాన కార్యదర్శి చందా విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు గందె రమేష్ కోశాధికారి పప్పుల శ్రీధర్,బొందుగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పప్పుల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రం,బిక్షపతి,సుదర్శన్, శ్రీనివాస్, సోమరాజు, అమర్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కూర సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం మీ అందరి సహకారంతో నా వంతు కృషి తప్పకుండా చేస్తానని, పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం





**వలిగొండ, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్య సభ్యుడు పాలకూర్ల వెంకటేశం కు ఇటీవల జరిగిన ప్రవేటు పాఠశాలల యాజమాన్యాల జిల్లా ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా టస్మా అధ్యక్షునిగా ఎన్నికైనారు. వారికి గాయత్రి పాఠశాల యాజమాన్య సభ్యులు ఉపాధ్యాయులు పూలమాల, శాలువాతో సత్కరించి, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సమస్యలపై పోరాడుతానని ప్రవేటు పాఠశాల యాజమాన్యాలకు ఏ సమస్యలు ఎదురైనా తన వంతు బాధ్యతగా ప్రవేటు పాఠశాల యాజమాన్యాలకు సహకరిస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడుగా నాపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన జిల్లా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ అనురాధ, యాజమాన్య సభ్యులు మురళీధర్ రెడ్డి, కొంతం బిక్షపతి, భీమిడి కవిత, పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి, రెబ్బ మల్లికార్జున్, స్వామి, సాయికుమార్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా లో స్పెషల్ బ్రాంచ్ లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న భువనయ్య ఎస్పైగా పదోన్నతి పొంది గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను క్యాంప్ కార్యాల యంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఎస్పీ భువనయ్యకు టూ స్టార్స్ తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని, విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు.

–నారాయణపేట, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):

## పదవతరగతి విద్యార్థులను నిద్ర లేపిన తహసిల్దార్



**వలిగొండ, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వేకప్ కాల్ చేసి విద్యార్థి ఇంటి డోర్ తట్టి విద్యార్థులను నిద్రలేపి పదవ తరగతి చదువుతున్నటువంటి ఎర్ర ఉపేందర్, ఉమా చందర్ ఇంటి వద్దకు వెళ్లి వారిని మోటివేట్ చేసి పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలి అదేవిధంగా చదువులలో మంచి ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగంలో స్థిరపడాలంటే ఈ నెల రోజులు కష్టపడి చదివి మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు మండల తహసిల్దార్ తెలిపారు. వారితో పాటుగా స్కూల్ అసిస్టెంట్ గోపి, స్వామి పాల్గొని విద్యార్థిని విద్యార్థులను మేలు కొలిపి విద్యార్థులు మంచిగా చదివి మంచి ర్యాంకులు సాధించిన పాఠశాలకు పేరుపేరునా ఉపాధ్యాయులు విద్యార్థులను కోరారు.

## త్రిశక్తి క్షేత్రంలో 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**వలిగొండ, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ విద్యాపురంలో వెలసిన హరిహర త్రిశక్తి క్షేత్ర దేవాలయ ఆవరణలో గురువారం శ్రీ మేధా దక్షిణామూర్తి, లక్ష్మీ హయగ్రీవస్వామి వారికి పంచోపనిషత్ మంత్ర పారాయణంతో అభిషేకం, ఏలకులతో విశేష అర్చన, హయగ్రీవ స్వామి వారికి చందనోత్సవం, దక్షిణామూర్తికి గన్నేరు పూలతో పూజ, ప్రదోష కాలార్చన పూజ, వేద స్వస్తి, రాజోపచారములు, హారతి, మంత్రపుష్పం, ఏకాంతసేవ తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు హర హర త్రిశక్తి క్షేత్రంలోని అమ్మవారికి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భిన్నూరి గోపాలకృష్ణ, కమలాకర్ శర్మ, డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, అనురాధ, మనోహరి, త్రిశక్తి క్షేత్ర ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ, హరి శర్మ, కృష్ణ కాంత్,రాకేష్, లోకనాథ్ తదితరులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ 5వ రోజు బ్రహ్మోత్సవాలని విజయవంతం చేశారు.

## ఎలక్షన్ లో కాంగ్రెస్ కు మాలల సత్తా చూపిస్తాం



**వలిగొండ, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల మాల మహానాడు మాజీ అధ్యక్షులు నీలం నరేందర్ మాట్లాడుతూ మాలల ఓట్లతో గెలిచిన నీవు, మాల మాదిగలకు చిచ్చు పెట్టి నేను ఈరోజు పెద్ద మహనీయునని గొప్పలు చెప్పుకుంటున్నాం. సంవత్సర కాలంలో నువ్వు చేసింది ఇదే బువ్వ చదువుకునే వ్యక్తి అయితే చదువుకోవాలి ఉద్యోగం సంపాదించుకోవాలి కానీ చదువుకోకుండా ఉద్యోగం కావాలని రిజర్వేషన్ ప్రకటించిన మనిషి మీరే ఏ రాష్ట్రంలోని రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రంలో స్వార్థం కోసం చేసిన నీవు రేపు రాబోయే ఎలక్షన్లో మాలల ఓట్ల కోసం ఏ ముఖం పెట్టుకొని వస్తావో మా సత్తా ఏందో నిరూపిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం గుర్రాల చెరువు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై, నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు స్థానిక వైద్య శాలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు అనిత, శ్రీనివాస్, ఎం ఎల్ హెచ్ పి స్రవంతి, ఏ ఎన్ ఎం సుజాత, ఆశా వర్కర్ రమాదేవి, అంగన్వాడి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపల్ నాజియా ఫాతిమా

**తాండూరు, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** ఐదవ తరగతిలో ప్రవేశాలకు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి ఎం.పీ.సీ, బై.పి.సి గ్రూప్ 2025, 26 సంవత్సర ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల ఆంగ్ల మాధ్యమం పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ నాజియా ఫాతిమా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ పరిధిలోని అల్పసంఖ్యాకుల బాలికల ఆంగ్ల మాధ్యమం గురుకులంలో నిష్ణాతులైన మహిళా అధ్యాపకులతో, మహిళా ఉపాధ్యాయులతో విద్యార్థినిలకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థినిలు ఆటలు ఆడుకోవడానికి విశాలమైన ప్రాంగణం ఉందని గుర్తు చేశారు. ప్రావీణ్యం కలిగిన వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో ఆటలు ఆడించడం జరుగుతుందని వివరించారు. అవసరం అయిన ఆట వస్తువులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని స్పష్టంగా వివరించారు. సౌకర్యంగా తరగతి గదులు, ల్యాబ్, కంప్యూటర్ విద్యను, డిజిటల్ బోధనను అందించడం జరుగుతుందని వెల్లడించారు. విద్యా సామాగ్రి అంతయు ఉచితంగానే అందించడం జరుగుతుందని తెలియజేశారు. బాలికలకు ఆరోగ్యం విషయంలో అనారోగ్య సమస్యలు ఏర్పడితే, ప్రాథమిక దశలోనే వైద్యం అందించడానికి స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని వివరించారు. బాలికలకు భద్రతగా సెక్యూరిటీ గార్డులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు, పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలు నేరుగా గురుకులానికి చేరుకుని, తనను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. చదువుతున్న పాఠశాల నుండి బోనాఫైడ్, పాస్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకురావాలని, దరఖాస్తు ఫారం గురుకులంలోనే అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉచితంగానే దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. మెరిట్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని గుర్తు చేశారు. 75 శాతం మైనారిటీ బాలికలకు మహత్తర అవకాశం ప్రభుత్వం కల్పించడం జరిగిందని తెలియజేశారు. మిగతా 25 శాతం ఇతర కులాల విద్యార్థినులకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని తాండూరు నియోజకవర్గంలోని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ ఫిబ్రవరి 28 వరకు ఉందని తెలిపారు. గురుకులానికి రానివారు నేరుగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇప్పటివరకు వంద దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వెల్లడించారు.



# బీసీల పై ఉక్కుపాదం మోపుతున్న కాంగ్రెస్ సర్కార్

### బీజేపీ రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్



**బోడుప్పల్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** బీసీ కుల గణన పేరుతో బీసీల జనాభా గణనీయంగా తగ్గిందని ఓసీ ల జనాభా పెరిగిందని వెల్లడించడం కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ అన్నారు. రాష్ట్ర శాసనసభ సాక్షిగా బీసీ కుల గణన వివరాలు తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పట్ల వారి చిత్తశుద్ధి ఏరకంగా ఉందో తెలియజేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం గానీ, గత ప్రభుత్వం 2014 లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం గానీ బీసీల జనాభా 51 శాతం కన్నా ఎక్కువ. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కుల గణన తరువాత కేవలం 56 శాతం అంటే కుల గణన ఎంత అశాస్త్రీయమైన పద్ధతిలో జరిగిందో తెలుస్తుంది. బీసీల గణనలో ముస్లిం బీసీ లు కూడా ఉన్నారని చెప్పడం తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. సమగ్ర బీసీ ల లెక్కలే ఇంత దారుణంగా వెల్లడించిన వారు రేపు కులాల వారీగా వెల్లడించే లెక్కలు కూడా తప్పుల తడకగానే వెల్లడిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ తమ వైఖరి ఖచ్చితంగా చెప్పకుండా డొంకతిరుగుడుగా వ్యవహరిస్తోంది. ప్రకటించిన ప్రతి హామీని నెరవేర్చకపోగా బీసీ, ఎస్సి, ఎస్టి, ఓసీ, మైనారిటీ పేర్లతో వివాదాలుకు తెరదీసి ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. మంత్రి పదవులు మొదలుకొని కమీషన్ల చైర్మన్ల పదవులదాకా బీసీల పట్ల వివక్ష చూపి కాంగ్రెస్ కపట ప్రేమను నటిస్తుంది. ఆరు గ్యారెంటీల అమలులో గోరంగా విఫలమైన కాంగ్రెస్, రాష్ట్ర ప్రజలను అయోమయంలోకి నెట్టింది. రాజకీయంగా ఎన్ని ఎత్తుగడలేసినా, ఎన్ని అవాంతరాలు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న బీసీ లు తమ కులాల ఆత్మగౌరవం కోసం, సామాజిక తెలంగాణ కోసం, రాజకీయ క్షేత్రంలో తమ వాటా కోసం, ప్రాతినిధ్యం కోసం పోరాటం చేస్తూనే తగిన గుణపాఠం నేర్పిస్తారు.



జీవీఎంసీ 49వ వార్డులోని జోనల్ – 5 జోనల్ కమిషనర్ రాము గురువారం పర్యటించారు. వార్డులోని చెత్త తరలింపు విధానాన్ని ఆయన నేరుగా పరిశీలించారు. వార్డు శానిటేషన్ కార్యదర్శులతో ఆయన సమావేశమై సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని సానిటరీ ఇన్స్పెక్టర్ త్రినాధరావును ఆయన ఆదేశించారు.

–విశాఖపట్నం, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):

# ప్యారానగర్ లో డంపింగ్ యార్డ్ వద్దు

- పచ్చని ప్రకృతిని ధ్వంసం చేయొద్దు
- డంపింగ్ యార్డ్ పనులు ఆపకుంటే ఆందోళన తప్పదు
- కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన నర్సాపూర్ ఏమ్మెల్యే సునీత రెడ్డి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** పచ్చని ప్రకృతి సంపద కలిగి ఉండే గుమ్మడిదల ప్యారా నగర్ ను కలుషితం చేయుటకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్ను తున్నాందని వెంటనే జీ హెచ్ ఎం సీ డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలని నర్సాపూర్ ఏమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి ఏమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గుమ్మడిదల మండలం ప్యారానగర్ సర్వే నెంబర్ 40,41,లో హైదరాబాద్ (జీ హెచ్ ఎం సీ) పరిధి డంపింగ్ యార్డును ఆ గ్రామ ప్రజలు వ్యతిరేకం తెలిపిన వందల మంది పోలీసులు పెట్టి ప్రజలను బయబ్రాంతులకు గురి చేయడం తగదని అన్నారు. ప్యారానగర్ మరో లగచర్లను చెయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. 151 ఎకరాలలో డంపింగ్ యార్డ్ ఏర్పటు చేయడం అంటే పచ్చని పకృతిని ద్వసం చేయడమేనన్నారు. చుట్టు పక్కల రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పోలీసులు పెట్టి డంపింగ్ యార్డ్ పనులు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఓ వైపు రాష్టంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని ఐనా డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులు చేపట్టడటం ఏమి టన్నారు. ఆ ప్రాంత రైతులు వరి కూరగాయలు పంటలు పండి స్తారని రైతుల పొలాలను కాలుష్యం చేయటం తగదని పేర్కొన్నారు. రైతుల పై అక్రమ కేసులు పెట్టి అనేక భయబ్రాంతులకు గురి చేయటం మానుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు నిలిపి వేయాలని లేనిచో అఖిల పక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఏమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ సిడిసి చచె ర్మెన్ కసాల బుచ్చి రెడ్డి, గుమ్మడిదల బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన నేతలు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణలో భాగంగా మాదిగ ఉపకులాలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ల ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం నగరి అద్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి నివాసంలో కలిసి దన్యవాదాలు తెలిలిపిన, దుద్ద ఆకాష్ రాజేంద్రనగర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు.

## ఈనెల 15 నుండి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ట



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ కిస్మత్పూర్ లోని శివరామకృష్ణ దేవాలయంలో ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరగనుంది. అలాగే 14వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా మొదటి ఆహ్వాన పత్రికను గురువారం ఉదయం రాష్ట్ర శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ దంపతులకు గ్రామ పెద్ద మన్నే కృష్ణ తో పాటు గ్రామ పెద్దలు అందించడం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు మానుకోండి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి



**ఇల్లందు, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు ఇరువురు వారి నాయకులతో కలిసి అసత్య ఆరోపణలకు పూనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. నకిలీ విత్తనాల డిస్ట్రిబ్యూషన్ తీసుకొని, అమాయక గిరిజన రైతులను మోసగించిన పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ కు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. లక్కినేని సురేందర్ అనే వ్యక్తి బట్టలు మార్చినంత సులువుగా పార్టీలు మారుస్తూ నకిలీ విత్తనాలను ప్రజలకు అంటగడుతూ కరప్షన్ కోసం గిరిజన రైతులను మోసం చెయ్యటాన్ని బిఆర్ఎస్ నేతలు వెనుకేసుక రావడంపై మండిపడ్డారు. ఆదివాసి గిరిజనులను మోసం చేస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టక ఏమి చేయమంటారు అంటూ ఆగ్రహించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు శాసనసభలో రైతులను మోసగించిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలన్న మాటలను గుర్తు చేశారు. మీ నాయకుడు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీని. నాయకులను బదలాం చెయ్యడం సరైన పద్ధతి కాదన్నారు. ఆయన్ని వెంటేసుకొని టేకులపెల్లి మండలంలో తిరుగుతే పడే ఓట్లు కూడా పడవని ఎద్దేవా చేశారు. చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజలకు సేవ చేసే దృక్పథం కలిగి ఉండాలన్నారు. లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే పై కానీ తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాయం స్వాతి మండల నాయకులు శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు,

## ఆలపాటి గెలుపు కోసం కృషి

### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**బెల్లంకొండ, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** మండలంలోని కూటమి ముఖ్య నాయకులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఎన్నికల నేపధ్యంలో నాయకులతో మాట్లాడుతూ కూటమి బలపరిచిన ఎమ్మెల్సి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలన్న ప్రతి ఓటర్ ని కలిసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించిన రానున్న మూడు వారాలు నిరంతరాయంగా పని చేసి అధిక మెజారిటీతో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలిపించాలన్న ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమము గుంటూరు మార్కెట్ మాజీ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కె మస్తాన్ షరీఫ్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నల్ల మేకల లక్ష్మీనారాయణ, కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, బెల్లంకొండ సర్పంచ్ జ్యోతి సముద్రం, మండల బిసి అధ్యక్షులు గుంజ గంగారావు, నరసరావుపేట పార్లమెంట్ టిడిపి కార్యదర్శి తమ్మిశెట్టి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భధారణలో అధిక బరువుతో అప్రమత్తం

### ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ స్వాతి



**తాండూరు, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలు మోతాదుకు మించి అధిక బరువు ఉంటే అనారోగ్య సమస్యలు తప్పవని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ స్వాతి సూచించారు. బి. ఎం. ఐ కొలమానం ప్రకారం ప్రతి ఒక్కరు బరువు కలిగి ఉండడం శ్రేయస్కరమని హితవు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో తనతో పాటు ప్రసూతి వైద్య నిపుణులు ఆసుపత్రికి వైద్యం నిమిత్తం సందర్శించే గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా సాధారణ ప్రసవానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు బి.ఎం.ఐ కొలతల ప్రమాణం కంటే అధికంగా బరువు ఉంటే కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. గర్భదారణ మధుమేహం, అధిక రక్తపోటు, గుండె అనారోగ్య సమస్యలు, గర్భస్రావం, నిర్జీవ జననం, శస్త్ర చికిత్సతో ఇన్ఫెక్షన్ కావడానికి అవకాశాలు ఉంటాయని వివరించారు. లావుగా ఉన్నవారు ప్రెగ్నెన్సీలో ఐదు కిలోల నుండి, 9 కిలోల వరకు బరువు పెరిగిన వారు మాత్రమే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అంతకంటే మించి బరువు పెరిగితే బి.ఎం.ఐ ప్రకారం అనారోగ్య ప్రమాదాలు తప్పవని సూచించారు. శిశువుకు పుట్టుకతో కలిగే రుగ్మతలు వివరించారు. లావుగా పుట్టడం, పెరుగుదల సమస్యలు, బాల్యంలోనే ఊబకాయం, ఆరోగ్య అభివృద్ధి ఆలస్యం, తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఆరోగ్య నియమావళి పై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. గర్భిణి స్త్రీలు ప్రతినెలా క్రమం తప్పకుండా ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. వారి సూచనల ప్రకారం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వెల్లడించారు. సాధారణ వ్యాయామం తప్పనిసరి చేయాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం మితంగా తీసుకోవడమే ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. ఆరోగ్య నియమావళి పాటించి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించాలి

## రాష్ట్ర అభివృద్ధి కోసం పెద్దల సభకు పంపించాలి





**బాపులపాడు, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** ఏపీ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించాలని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ చైర్మన్ కోట వీరబాబు పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు హనుమాన్ జంక్షన్, విజయవాడ రోడ్డులోని టిడిపి నేత ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు నివాసంలో పోలింగ్ బూత్ ఇన్చార్జిలు, కూటమి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోట వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలన్న, పూర్వ వైభవం రావాలన్న కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడు నెలల క్రితం ఎంత ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారో, అలాగే పట్టభద్రులు ఎన్నికల్లో కూడా అత్యధికంగా ఓటింగ్ లో పాల్గొని ఆలపాటికి గన్నవరం నియోజకవర్గంలో మంచి మెజారిటీ సాధించి శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు మరింత బలాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు వైస్ చైర్మన్, గన్నవరం నియోజకవర్గ టిడిపి పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందే ప్రతి అంశాన్ని జగన్ రెడ్డి కాల రాసాడని మండిపడ్డారు. 2014 నుండి 2019 వరకు ఐదేళ్ల టిడిపి పాలనలో పోలవరం ప్రాజెక్టు 70 శాతం పూర్తయితే జగన్మోహన్ రెడ్డి హయాంలో ఉద్దేశపూర్వకంగానే నిర్మాణాన్ని జాప్యం చేసి వికృతానందం పొందాడని ధ్వజమెత్తారు. పోలవరం పూర్తయితే 1000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తితోపాటు లక్షలాది ఎకరాలకు సాగునీరు అందేదని వివరించారు. బాపులపాడు మండలంలో 27 గ్రామాల్లో ఉన్న 2,600 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కూటమి పార్టీల నేతలు వ్యక్తిగతంగా కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర టిడిపి నాయకులు, గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి మరల రాష్ట్రాన్ని పునఃనిర్మిస్తుందని వివరించారు. ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పింఛన్ల పెంపుతో పాటు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నార్తులకు అన్న క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన భోజనం, వందల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు మరమ్మతులు వంటివి ఎన్నో చేశామని చెప్పారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటికి ఓటు వేయడం ద్వారా వైసిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, రాష్ట్ర టిడిపి నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు వేగిరెడ్డి పాపారావు, యనమదల వెంకయ్య రావు తదితరులు ప్రసంగించి క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యవహారాలపై చర్చించారు. సమావేశం అనంతరం ఎన్డీఏ కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రచార పోస్టర్లను విడుదల చేసి బాపులపాడు గ్రామంలోని ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలను అందజేసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, పోలింగ్ బూత్ ఇన్-చార్జులు అట్లూరి శ్రీనివాసరావు, చిన్నాల లక్ష్మీనారాయణ, చలసాని శ్రీనివాసరావు, మండాది రవీంద్ర, తుమ్మల బ్రహ్మాజీ, మొవ్వ వేణుగోపాల్, చెరుకూరి హరికృష్ణ, మాదాల శ్రీనివాసరావు, ఆర్నేపల్లి సూరిబాబు, కొమ్మారెడ్డి రాజేష్, ఎర్రుబోయిన కుమారస్వామి, కొండపల్లి వెంకటేశ్వరరావు, సాయిల నాగేశ్వరరావు, పుసులూరు లక్ష్మీనారాయణ, తాడిశెట్టి శ్రీను, రాజేష్, వరిగంజి కిషోర్, లంక అజయ్, చందు, చీలి ఆనంద్ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ రామలింగేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం



**పెబ్బేరు, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానం నిర్మాణానికి ,పెబ్బేరు భవన కార్మికుల సంఘం సభ్యులు గుడి నిర్మాణం కోసం 30వేల 121 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణంతో ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందన్నారు. అందరూ సన్మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో రామలింగేశ్వర దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ పాలక మండలికి వీడ్కోలు సన్మానం



**నాగారం, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పాలక మండలి 5సంవత్సరాల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక 9వవార్డ్ లోనీ ఎస్వి నగర్ రోడ్ నెంబర్ - 7 కొలువై ఉన్న శ్రీ సాయి అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానికులు మున్సిపాలిటీ పాలక మండలికి ఘన సన్మానం. ఈ సందర్బంగా మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రరెడ్డిని, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ కోమిరెల్లి అనితని వివిధ వార్డుల కౌన్సిలర్స్ మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, కౌకుట్ల మమత రెడ్డి, గూడూరు సబితా గౌడ్, అన్నంరాజు సుమిత్ర సురేష్,బీజ్జా శ్రీనివాస్ లను స్థానిక కాలనీ వాసులు ఘనంగా సత్కారం చేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా స్థానిక మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ పదవులకే విరమణ కానీ ప్రజా సేవకు మేము ఎప్పుడు ముందుఉంటాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంజలా నర్సింహా గౌడ్,కొత్త గోపాల్ రెడ్డి, సత్యంరాజు,చెండి శ్రీనివాస్,కేసీఎస్ రెడ్డి, మోడల నర్సింహా,యాకయ్య, చంద్రయ్య,నర్సింహా,రామ్ సుధాకర్, లక్ష్మణ్, శ్రీరాములు,జ్ఞానేశరీ, రాజ్య లక్ష్మి, సతీష్ రెడ్డి,వీరయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కవి సమ్మేళనానికి ఆహ్వానం




**అంబర్ పేట, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ గోల్నాకకు చెందిన ప్రముఖ కవి, ఉపాధ్యాయుడు మహమ్మద్ రవూఫ్ కు ఢిల్లీ నుంచి ఆహ్వానం అందినది. తెలుగు సాహిత్య కళా పీఠం,అనంత సాంస్కృతిక వేదిక, ఆదిలీల ఫౌండేషన్ సంయుక్తంగా తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఈ నెల 8, 9న ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో నిర్వహించనున్న సాహిత్య కార్యక్రమాలు, నాటకం, అష్టా వధానం, కవి సమ్మేళనంలో పాల్గొనేందుకు ఆయనకు అవకాశం లభించింది. ఢిల్లీ నుంచి ఆహ్వానం అందడం పట్ల మహమ్మద్ రవూఫ్ కు గోల్నాక డివిన్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డివిన్ నర్సింగ్ రావు, సతీష్ ముదిరాజ్ అభినందనలు తెలిపారు.

## రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

### జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్



**డోర్నకల్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ బీసీ లకు 42, శాంతం రిజర్వేషన్ కల్పించడంతో, డోర్నకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు భతుల శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆదేశాలతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రవేశపెట్టిన రిజర్వేషన్ ను బీసీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి రామచంద్రు నాయక్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దళితులకు, బిసిలకు, ఎస్టీలకు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రముఖ స్థానం కల్పించిందన్నారు. బీసీ కులగణన, అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం అని రాష్ట్రాల ప్రజలు స్వాగతించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో పేదలు గొప్పగా బ్రతకాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమీర్, శీలం శ్రీనివాస్ ఎల్లావుల హరికృష్ణ మాదా శ్రీనివాస్ ఖాదర్ బాబా రెడ్డెబోయిన శంకర్ రెడ్డెబోయిన భాస్కర్ ఫరీద్ పాష ఉపేందర్ మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు ఆంగోత్ వెంకన్న, నాయకులు కార్యకర్తలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సంగీత ప్రపంచంలో.. వెలకట్టలేని ఆభరణంలతా మంగేష్కర్

- ఘనంగా గాన కోకిల లతా మంగేష్కర్ వర్ధంతి
- ఘంటసాల కళా సమితి గౌరవ అధ్యక్షులు శిఖా శాంసన్



**బెల్లంకొండ, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** భారతీయ సంగీత ప్రపంచానికి ఆభరణము లతా మంగేష్కర్ అని గంటసాల కళా సమితి గౌరవ అధ్యక్షులు శిఖా శాంసన్ అన్నారు. మండలంలోని క్రోసూరు లోని కుదవన్ కళా కళామందిరంలో గాన కోకిల లతా మంగేష్కర్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి క్రోసూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు అచ్చంపేట పిహెచ్సి ఆరోగ్య విస్తరణ అధికారి పోసిపోగు వెంకట్రావు లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ లతా మంగేష్కర్, అద్భుతమైన గాత్రము, నెమ్మది అయిన స్వరము, భావోద్వేగా పూరితమైన గానంతో భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు లతా పాడిన ఏ మేరే వాతన్ కే లోగో దేశభక్తి గీతం భారతీయుల హృదయం తాకింది అని అన్నారు. దాని ప్రదర్శన సమయములో ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కన్నీరు పెట్టుకున్నారు అన్నారు. ఈ గీతం భారతదేశం కోసం ఆమె చేసిన అత్యుత్తమ సాంస్కృతిక కృషిగా గుర్తించబడిందన్నారు. లతా మంగేష్కర్ భారతీయ సంగీత రంగానికి చేసిన సేవలకు గాను ఆమెకు భారతరత్న, పద్మభూషణ్, పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించాయని శాంసన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి శ్రీనివాసరావు సాంబశివరావు శివుడు తదితరులు పాల్గొన్నారు.

## మీ కుటుంబ సభ్యుడిగా అందించండి.

### ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** మేధావులు మౌనం వీడాల్సిన సమయం ఇది. ప్రశ్నించే గొంతుకగా, సమస్యలను పరిష్కరింప చేసే సత్తా ఉన్నవాడిగా శుక్రవారం కరీంనగర్ నిజమాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నాను.నాకు అండగా నిలిచి మద్దతుగా లక్షలాదిగా తరలి వచ్చి ఆశీర్వదించండి. నా 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలకు ప్రశ్నించే గొంతుకగా సమస్యలను పరిష్కరింప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చాను. ఇప్పటి వరకు మీరందరు అండగా నిలిచి ఆశీర్వదించారు. ఈ నెల 7వ తేది శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు నామినేషన్ వేస్తున్నాను. మీరందరు నా వెంట తరలి వచ్చి నాకు అండగా నిలిచి మీ బిడ్డగా, మీ వాడిగా, మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించి ఆశీర్వదించగలరు. నా నామినేషన్ ప్రక్రియ కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి లక్షాలాధిగా తరలివచ్చిన మీఅందిరితో కలిసి కోర్టు సర్కిల్, ఆర్ అండ్ బి గెస్టౌజ్, తెలంగాణ చౌక్ నుండి ప్రతిమ మల్టీప్లెక్ మీదుగా కరీంనగర్ కలెక్టరేట్లో పట్టభద్రుల సాక్షిగా నామినేషన్ వేస్తున్నాను. భ్రష్టుపట్టిన ప్రస్తుత రాజకీయాలను ప్రక్షాళన చేయడానికి మీరు నాకు అండగా ఉన్నరనే ధైర్యంతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలోకి అడుగుపెట్టిన నన్ను వెంట ఉండి ముందుకు నడిపించాలని మీ అందరికి పేరుపేరున సవినయంగా మనవి చేస్తున్నాను.

## డిప్యూటీ జైలర్ కు మాతృవియోగం



**వరంగల్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** రంగశాయిపేటకు చెందిన వరంగల్ సెంట్రల్ జైలు డిప్యూటీ జైలర్ శెంకేసి వెంకటేశ్వర్లు, ఎన్పీడీసీఎల్ వరంగల్ డీఈ శెంకేసి మల్లికార్జున్ ల తల్లి కమలమ్మ(82) గురువారం కన్నుమూశారు. కొంతకాలంగా ఆమె వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆమె భౌతిక కాయానికి ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు వెంకటేశ్వర స్వామి, గీత, ఎన్పీడీసీఎల్ ఇంజనీర్లు, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, సీనియర్ జర్నలిస్టు శంకర్ రావు శెంకేసి, సామాజికవేత్త మండలపరశు రాములు, మహమ్మద్ సిరాజ్ రేకులపల్లి సోమేశ్వర్ ఎండి యాకూబ్ దామర కొండ కరుణాకర్ టీఎన్జీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదే వేణుగోపాల్ మండల నరసింహా రాములు పలువురు స్థానిక ప్రముఖులు నివాళులర్పించారు. అంత్యక్రియలు శుక్రవారం రంగశాయిపేటలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా, రంగశాయిపేటలో మూడు రోజుల వ్యవధిలోనే అనారోగ్య కారణాలతో ఐదుగురు మృతి చెందడంతో విషాదం నెలకొంది.

## రంగశాయిపేట వాకర్స్ ఆధ్యాత్మిక విహార యాత్ర




**వరంగల్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** రంగశాయిపేట వాకర్స్ సొసైటీ సభ్యుల విహారయాత్ర. మూడవ రోజుకు చేరుకుంది. వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట వాకర్స్ సొసైటీ సభ్యులు ఐదు రోజుల విహారయాత్ర కొనసాగిస్తున్నారు. గురువారం గోకర్ణం, మురుడేశ్వర్, గోవా మంగళవారం విహారయాత్రకు బయలుదేరారు. విహారయాత్రలో పాల్గొన్న సంఘం అధ్యక్షులు బక్కి.రవి, కార్యదర్శి బక్కి. నాగేందర్, కోశాధికారి గుండు.మోహన్, గౌరవ అధ్యక్షులు కుల్ల. వీరస్వామి సభ్యులు శేర్ల. అనిల్ కుమార్, పోతు. రమేష్, శెంకేషి. రాజేష్, కేదాసి. రాజేష్, జివ్వాజి. సాగర్, గోపాల.కుమారస్వామి, కందికొండ. కుమారస్వామి, గాదె. రవి, సంపత్,కేదాసి. రాజేష్, శంకేశి. నక్కీ, తోట. మహేందర్, బజ్జూరి. ప్రభాకర్, శెంకేషి. కిరణ్, పుష్ప, ఎలుగు. ఉపేందర్, తదితరులు వెళ్లారు. ఈ సందర్భంగా బక్కి రవీ మాట్లాడుతూ నేటి సమాజంలో ఒత్తిడితో జీవించే జీవనంలో కొంత సేదతీరడం, ఒత్తిడి లేని జీవనాన్ని అలవాటు చేసుకోవడం చాలా అవసరం అని అన్నారు. ఇలాంటివి సంవత్సరానికి ఒకసారి అయినా విహారయాత్రలకు వెళ్లడం వలన ప్రశాంతమైన జీవనాన్ని పొందవచ్చును అని అన్నారు. వచ్చే సంవత్సరం కుటుంబ సభ్యులతో కూడా వెళ్ళినట్లయితే ఆనందమైన జీవనాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు.

# విలాస జీవితం కోసం నకిలీ దందా

### నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తూ పట్టుబడ్డ యువకులు



**హైదరాబాద్,ఫిబ్రవరి6(నిఘా న్యూస్):** విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడ్డ పలువురు యువకులు నకిలీ విద్యార్హత పత్రాలను సృష్టిస్తూ అమాయకులను మోసాగిస్తున్నారని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ స్వామి తెలిపారు. శాలిబండ ప్రాంత వాసి అబ్దుల్ ఖదిర్(47) చిన్నచిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గురువారం మీడియాతో చెప్పారు. ప్రైవేట్ కంపెనీల్లో సంపాదిస్తున్న నెలవారీ వేతనంతో విలాసవంతమైన జీవితం గడపలేకున్నాడన్నారు. నగరంలో ఉద్యోగ రీత్యా, విదేశాలకు వెళ్లాలనుకునే నిరుద్యోగులకు నకిలీ విద్యార్హత పత్రాలను అంటగట్టి సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు. ఇందుకోసం అతని స్నేహితుడైన మహమ్మద్ షకీల్ (37)కు తన ప్లాన్ వివరించి డబ్బులు సంపాదించడానికి సులువైన మార్గమని సూచించాడు. కాన్పూర్ నివాసి సంజయ్ శర్మ అలియాస్ సాహిల్ శర్మతో నిందితులు సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్ నగరంలో నిందితులు అమాయకులను గుర్తిస్తూ వారికి దేశంలోని విశ్వవిద్యాలయాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని చెప్పి, భాదితుల అవసరాల మేరకు నగదును డిమాండ్ చేసే వారు. బాధితుల నుండి నగదు తీసుకున్న నిందితులు సాహిల్ శర్మకు వివరాలు అందించేవారు.సాహిల్ శర్మ బాధితుల వివరాలతో నకిలీ విద్యార్హత పత్రాలను తయారు చేసి వాటిని అబ్దుల్ ఖదిర్‌కు కొరియర్‌లో పంపేవాడు. వాటిని నిందితులు అమాయకులకు అంటగట్టేవారు. నిందితుల గురించి.. నకిలీ విద్యార్హత పత్రాల తయారీ గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు డబీర్ పుర పోలీసులతో కలసి బుధవారం చంచల్‌గూడ న్యూ రోడ్‌లోని డైమండ్ హోటల్‌లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.నిందితులపై హైదరాబాద్‌లోని కంచన్ బాగ్,చంద్రయణ గుట్ట, హుస్సేని ఆలం పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల వద్ద నుండి కాకతీయ విశ్వవిద్యాలయనికి చెందిన నకిలీ సర్టిఫికెట్లు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఎనిమిది నకిలీ సర్టిఫికెట్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ/సీనియర్ సెకండరీ ఎడ్యుకేషన్‌కు చెందిన (10) నకిలీ సర్టిఫికెట్లు,న్యూఢిల్లీ, అన్నామలై విశ్వవిద్యాలయం నకిలీ సర్టిఫికెట్లతోపాటు ఓ ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అదనపు డీసీపీ స్వామి తెలిపారు.నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని వెల్లడించారు.ఈ సమావేశంలో మలక్ పేట్ ఏసీపీ శ్యాంసుందర్ తో పాటు ఇన్స్పెక్టర్ నాను నాయక్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్ ఎస్ఐ ఆత్మహత్య

### కుటుంబ కలహాలే కారణమని అనుమానం

**ములుగు,ఫిబ్రవరి6(నిఘా న్యూస్):** గోవిందరావుపేట మండలం ప్రసాలో నివాసం ఉంటున్న ఏఆర్ ఎస్ఐ సుర్ణపాక లక్ష్మీనర్సు (36) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో గురువారం కలకలం సృష్టించింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని 15వ బెటాలియన్‌కు చెందిన లక్ష్మీనర్సు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ ఎస్ఐగా పని చేస్తున్నారు. కుటుంబంతో ములుగు జిల్లా గోవిందరావుపేట పస్రాలో నివాసం ఉంటున్నారు. ఆయన స్వస్థలం కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలం మాణిక్యారం. ఆయన నివాసంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. చుట్టుపక్కలవారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పస్రా ఎస్ఐ కమలాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలతోనే ఆయన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇదిలా ఉండగా.. మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, భార్యాభర్తల మధ్య బుధవారం గొడవ జరిగిందని.. దాంతో భార్యను ఇంటి నుంచి ఎస్ఐ గెంటివేశారని.. దాంతో ఆమె హన్మకొండలోని బంధువుల ఇంటికి పిల్లలతో కలిసి వెళ్లినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రతీకారేచ్ఛలో మావోయిస్టులు

### సామాన్య గిరిజనులపై దాడులు

### ఇన్‌ఫార్మర్ నెపంతో వరుసగా హత్యలు

**రాయపూర్, ఫిబ్రవరి6 (నిఘా న్యూస్):** గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారా అన్న అనుమానం కలుగుతోంది. తమ అనుపానాలు పోలీసులకు ఎలా చేరుతున్నాయన్న కక్షలో అనుమానం ఉన్న వారిని మట్టుపెడుతున్నారు. ఇది వారిలో ఫ్రస్టేషన్‌కు కారణంగా చెప్పుకోవాలి. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితిలోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా సామాన్యులపై కసి తీర్చుకుంటున్నారు. వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుంటున్నారు. మావోయిస్టుల ఇన్‌ఫర్మేషన్ పోలీసులకు అందిస్తున్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారందర్నీ కాల్చి చంపుతు న్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుడ్డి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మద్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మద్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుధ్దాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. రెండు హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజుల వ్యవధిలోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయిస్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితకబాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వణికి పోతున్నాయి.

## క్రీడాకారులకు ప్రోత్సాహకాలు విడుదల

### నగదు ప్రోత్సాహకాలు ప్రకటించిన ఎపి ప్రభుత్వం

### శాప్ చైర్మన్ రవి నాయుడు వెల్లడి

**అమరావతి, ఫిబ్రవరి6 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం అమరావతిలో విలేకర్లతో మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు 224 మంది రాష్ట్రంలోని క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. 189 మంది క్రీడాకారులకు రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ చైర్మన్ రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు.. ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతో పాటు క్రీడా సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి.

రాష్ట్రంలోని క్రీడాకారుల సమస్యలను ఇటీవల సీఎం చంద్రబాబు దృష్టికి రవి నాయుడు తీసుకు వెళ్లిన విషయం విదితమే. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎటువంటి ప్రోత్సహాకాలు అందజేయలేదు. దీంతో వందలాది మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆడుదాం ఆంధ్ర పేరుతో అట్టహసంగా క్రీడలను ఏర్పాటు చేశారు. క్రీడాకారుల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అందుకోసం భారీగా నిధులు సైతం కేటాయించారు. కానీ ఇది సైతం అంతగా సక్సెస్ కాలేదు. అంతేకాదు.. ఇందులో భారీ కుంభకోణం చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

## జగన్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలు

**● 30 ఏళ్లు అధికారం అంటూ పగటి కలలు ● మండిపడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది**



**కడప, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** మళ్లీ అధికారంలోకి వస్తాం.. జగన్ 2.0 వేరుగా ఉంటుంది.. ఈసారి అధికారంలోకి వస్తే 30 ఏళ్లు మనదే పాలన ఉంటుందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి ఎదురుదాడి చేశారు. వైఎస్ జగన్ ప్రతిపక్ష హోదా కోల్పోయారు. 30 ఏళ్ల నా పాలన, 175 /175 ఎమ్మెల్యే, 25/25 ఎంపీలు అనే వారు అంటూ ఎద్దేశా చేశారు.. ఇక, ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోబోతోంది.. ఇక, ఏపీలో వికసిత భారత్ ద్వారా నీకు రాజకీయం లేకుండా చేస్తాం అంటూ హెచ్చరించారు.. నా వెంట్రుక కూడా పికలేరు అనుకుంటున్నారు.. అయితే, అభివృద్ధి ద్వారా నీకు భవిష్యత్ లేకుండా చేస్తాం అన్నారు.. నేను బటన్ నొక్కా.. బటన్ నొక్కా అని చెబుతున్న జగన్.. బటన్ నొక్కి ప్రజలకు బటర్ మిల్క్ ఇచ్చాడు అంటూ సెటైర్లు వేశారు. ఇక, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో గుండెపోటు అన్నారు.. వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్తే అడ్డుకున్నారు.. వైఎస్ జగన్ రెప్పకు దెబ్బతగిలితే అది హత్య, మీ చిన్నాను హత్య చేస్తే కనపడదా..? అంటూ నిలదీశారు ఆదినారాయణరెడ్డి.. జమ్మలమడుగులో మా గ్రామానికి చెందిన వ్యక్తి ఎదో చేస్తే అది నేను చేశాను అట అసాంఘిక కార్యకలాపాలు చేయించే వ్యక్తిని చెప్పుతో కొడతా.. అంటూ హెచ్చరించారు.. నేనే పోలీసులను అదేశించా? అసాంఘిక కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరాను అన్నారు.. నా కార్యకర్తలకు ఉద్యోగాలు కోసం పోరాడుతున్నాను.. అంతే తప్ప నేను పరిశ్రమలకు పెట్టే వారికి వ్యతిరేకంగా పని చేయలేదని స్పష్టం చేశారు.. వాల్తేరు డివిజన్ కాదని, విశాఖ కు రైల్వే డివిజన్ ఇచ్చాం.. దవోస్‌లో చర్చలు జరిగాయి.. 10 వేల కోట్లతో కడపకు స్టీల్ ఎ÷-లాంట్ రాబోతోంది.. జగన్‌ను ఏకాకిని చేస్తాం అని ఆదినారాయణరెడ్డి అన్నారు. జలజీవన్ మిషన్ కు భారీగా నిదులు తెచ్చాం? జగన్ సార్ ది పెద్ద అంగడి, అవినాష్, పెద్దిరెడ్డి, విజయ సాయి రెడ్డి వీళ్లది సూపర్ మార్కెట్, మిగిన వైసీపీ వారిది చిల్లర అంగడి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## నకిలీ ఐడి కార్డుతో సచివాలయ ప్రవేశానికి యత్నం

### అడ్డుకుని అరెస్ట్ చేసిన భద్రతా సిబ్బంది

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నిఘా న్యూస్):** తెలంగాణ సచివాలయంలోకి నకిలీ తహసీల్దార్ వెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. తిప్పర్తి తహసీల్దార్ అని చెప్పి అంజయ్య అనే వ్యక్తి నకిలీ ఐడీ కార్డుతో సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చి అడ్డుకున్నారు. తిప్పర్తి ఎంఆర్వో కార్యాలయానికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడంతో అంజయ్య నకిలీ తహసీల్దార్ అని తేలింది. ఎస్టీఎఫ్ ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు అంజయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అంజయ్య వచ్చిన వాహనంపై కూడా తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అని స్టిక్కర్ ఉండటంతో పోలీసులు కంగుతిన్నారు.

## హాస్టళ్లలో రాత్రి బసతో వెన్నుతట్టిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి6 (నిఘా న్యూస్):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రయత్నాలు మొదలు పెట్టారు. వసతి గృహాల్లో బస, విద్యార్థుల ఇంటి తలుపు తట్టే కార్యక్రమాలను చేపట్టారు. సంస్థాన్ నారాయణపురంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసిన కలెక్టర్.. తెల్లవారుజామున 5 గంటలకే కంకణాలగూడెం వెళ్లి పదో తరగతి విద్యార్థి ఇంటి తలుపు తట్టారు. జిల్లాలోని 86 గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశంతో ఇదే రోజున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అ గ్రేడ్‌లో ఉన్న 800 మంది విద్యార్థుల ఇంటి తలుపు తట్టి వారిలో ప్రేరణ కలిగించే కార్యక్రమం చేపట్టారు.

## అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్

### ఇరిగేషన్ డైరీ అవిష్కరణలో మంత్రి నిమ్మల

**విజయవాడ,ఫిబ్రవరి6(నిఘా న్యూస్):** ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

## మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని కోరిన నార్సింగి పోలీసులు

### డ్రగ్ వినియోగం కూపీలాగే ప్రయత్నాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నిఘా న్యూస్):** మస్తాన్ సాయి కేసులో పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. దీనిలో భాగంగా మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని నార్సింగ్ పోలీసులు కోరారు. ఇందులో లోతైన దర్యాప్తు చేయాలని భావిస్తున్న పోలీసులు.. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో వందలాది వీడియోస్‌ను గుర్తించిన పోలీసులు.. మొబైల్‌ను సీజ్ చేశారు. మస్తాన్ సాయి స్నేహితుడు కాజాను అరెస్ట్ చేసి 41 నోటీసులు జారీ చేశారు. డ్రగ్స్ టెస్ట్‌లోనూ మస్తాన్ సాయికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. మస్తాన్ సాయి మొబైల్‌లో వేలాదిమంది అమ్మాయిల కాంటాక్ట్ లిస్ట్ ఉన్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని ఆరా పోలీసులు ఆరా తీయనున్నారు. నగ్న వీడియోలు, డ్రగ్స్ వ్యవహారంపై నార్సింగి పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా.. మస్తాన్ సాయి కొంతమంది యువతులను ట్రాప్ చేసి నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ పాల్పడ్డాడని అభియోగాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు పోలీసులు. మరోవైపు మస్తాన్ సాయి డ్రగ్స్ వ్యవహారం కూడా బయటపడింది. వీకెండ్స్‌లో తన ఫ్లాట్‌లో డ్రగ్స్ పార్టీలు చేసేవాడని.. దీనికి సంబంధించిన వీడియోలను కూడా పోలీసులు సేకరించారు. డ్రగ్స్, నగ్న వీడియోలకు సంబంధించి పూర్తి స్థాయిలో నార్సింగ్ పోలీసులు విచారణ జరిపే అవకాశం ఉంది. లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు.. మస్తాన్ సాయిని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు కూడా తరలించారు. అయితే జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించే క్రమంలో మస్తాన్ సాయికి కాజా అనే యువకుడికి డ్రగ్ టెస్ట్ చేయడంతో ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది. ఈ క్రమంలో డ్రగ్ కోణాలపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని పోలీసులు భావిస్తున్నారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్, మొబైల్‌ను సీజ్ చేసిన పోలీసులు... వాటిని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. వచ్చే వారంలో ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వచ్చే అవకాశం ఉంది. ఈ రిపోర్టుపై, వారంతరాల్లో డ్రగ్స్ పార్టీలపై మస్తాన్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపే అవకాశం ఉంది. నార్సింగ్ పోలీసులు వారం రోజుల పాటు కస్టడీకి కోరినప్పటికీ కోర్టు ఎన్నిరోజుల పాటు కస్టడీకి అనుమతిస్తుంది అనేది మరికాసేపట్లో తెలియనుంది.

# రాజకీయాల్లో కూడా మాదిగలకు రిజర్వేషన్లు దక్కాలి!

**హైదరాబాద్,ఫిబ్రవరి6(నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఇదో చారిత్రక నిర్ణయంగానే చూడాలి. అయితే కేవలం ఉద్యోగాల్లో మాత్రమే గాకుండా ప్రథమంగా రాజకీయ రిజర్వేషన్లు దక్కాలి. అది కూడా ఎల్లకాలం ఒకే కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్లు దక్కరాదు. అంతేగాకుండా ఒకే కుటుంబం రిజర్వేషన్లు తన్నుకుపోవడం కూడా సరికాదు. నిజానికి నిజమైన ఉద్యమం ఇక్కడే మొదలు కావాలి. మందకృష్ణ వీలయితే రాజకీయ ఉద్యమం మొదలు పెట్టాలి. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు రావాలన్న నినాదం ఎత్తుకోవాలి. తెలంగాణలో తీసుకుంటే కాకాగా పేరున్న వెంకటస్వామి కుటుంబమే మూడు రాజకీయ పదవులు పొందింది. ఇదో రకంగా రిజర్వేషన్లను అపహాస్యంచేయడమే. ఇది ఒకక ఎస్సీల్లోనే కాదు.. అన్ని స్థానాల్లో కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నినాదం రావాలి. నినాదం కాస్తా రాజ్యాంగ నిర్ణయం కావాలి. కేంద్రంలోసోనియా కుటుంబంలో మూడు పదవులు అంటే ముగ్గురు ఎంపిలుగా ఉన్నారు. తెలంగాణలోనే కెసిఆర్ కుటుంలో నలుగురైదుగురు, చంద్రబాబు కుటుంబంలో నలుగురైదుగురు ఉంటున్నారు. ఓవైసీ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ముల్లో ఇద్దరికిద్దరు జీవితాంతం ఎంపిగా, ఎమ్మెల్యేగా ఉంటున్నారు.

ఇలాంటి వాటిపై ఆంక్షలు ఉండాలి. ఒకే కుటుంబ మూలాలు ఉన్న వారికి ఒక్కటే సీటు అన్న రాజ్యాంగ నిర్ణయం రావాలి. ఒక్కరు రెండు పర్యాయాలకు మించి రాజకీయ పదువులు పొందకుండా చూడాలి. ఎస్సీవర్గీకరణ నేపథ్యంలో ప్రజలంతా ఇలాంటి పోరాటాలు చేయాలి. వేల ఏళ్లుగా షెడ్యూల్డ్ కులాలు అట్టడుగు స్థాయిలో ఉంటున్నారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు దక్కకుండా అస్పృశ్యత, అంటరాని తనాన్ని అనుభవించారు. వారికి రాజకీయంగా కూడా పదవులు గట్టిగా దక్కడం లేదు. దక్కినా బిచ్చం మాదిరిగా వేస్తున్నారు. రిజర్వేషన్లు ఉండబట్టి వీరంతా అక్కడక్కడా కొంత ప్రాతినిధ్యం పొందుతున్నారు. రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ రిజజర్వేషన్లు కూడా కొందరికే దక్కుతు న్నాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కారణంగా కొంత మెరుగు పడవచ్చు. మాదిగ ఉపకులాల్లో మరీ అధ్వాన్నంగా ఉన్న వారెందరో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్‌సి)59 ఉపకులాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. ఇందులోనూ మాలలే ఎక్కువ శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. జనాభాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ సామాజికంగా బాగా వెనుకబడ్డ కులం మాదిగ వర్గం మాత్రమే. మాదిగ కులంలోనూ ఇంకా అట్టడుగు స్థాయికి చెందిన డక్కలి వంటి వారు ఉన్నారు. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే కారణంగానే మందకృష్ణ ఉద్యమించాల్సి వచ్చింది. కానీ రాజకీయాలు పెత్తందార్లు, ఉన్నత వర్గాల చేతుల్లో ఉన్న కారణంగా మాదిగల రిజర్వేషన్ పోరాటం మూడు దశాబ్దాలుగా కొనసాగింది. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. అందుకే తమజాతికి న్యాయం జరగాలన్న పట్టుదలతో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్ర రాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. అయినా చివరకు పోరాటానికి గుర్తింపు దక్కింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో వాస్తవాలు గుర్తించి వర్గీకరణకు ఆమోదం ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్‌సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని దేశం గుర్తించింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. మాదిగలు కన్నా తక్కువ సంఖ్యా బలం ఉన్న మాలల ఇంతకాలం రిజర్వేషన్‌లను అనుభవించారు. ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం , తీర్పును అమలు చేసేందుకు అసెంబ్లీ వేదికగా చర్చించి ఆమోదించడం శుభపరిణామం. ఈ క్రమంలో వీరికి రాజకీయంగా కూడా రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. కేంద్రం కూడా రాజకీయ రిజర్వేషన్లలో వీరి వాటాను గుర్తించి రాజ్యాంగ సవరణలు చేస్తే మరీమంచిది. పనిలో పనిగా రాజకీయ రిజర్వేషన్లలో మార్పులు తీసుకుని రావాల్సిన ఆగత్యం గుర్తించాలి. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్‌సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కేలా చేయాలి. ప్రభుత్వ పథకాలలో,కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్‌సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కినప్పుడే సంపూర్ణంగా న్యాయం చేకూరగలదు.



## రేవంత్ రెడ్డితో గిరిజన ప్రతినిధుల భేటీ

**విద్యుత్, పోడు భూములు, రహదారుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎస్టీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఎంపీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎంని కోరారు. అంతేగాక ఆదివాసి ప్రాంతాల్లో రహదారులు, ఇందిరమ్మ ఇల్లు. బోరుబావులు విద్యుత్ పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్కతో పాటు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఎంపీ పోరిక బలరాం నాయక్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివాసి గిరిజన నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

- నాగారం బాలాజీ స్వీట్ హౌస్, ఆర్ ఎల్ నగర్ అక్రమ సెల్లార్ కూల్చివేత
- నాగారం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీదేవి



**నాగారం, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** అక్రమ నిర్మాణాలను నాగారం మున్సిపల్ కమీషనర్ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారిని శ్రీదేవి ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలు తొలగించారు. నాగారం మున్సిపల్ పరిధిలోని ఆర్ ఎల్ నగర్ లోని ప్రధాన రహదారి పై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులు రావడంతో నాగారం టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీదేవి మున్సిపల్ సిబ్బందితో జెసిబి ల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారిని శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఆక్రమ నిర్మాణాలు కూల్చివేతల తర్వాత తిరిగి నిర్మాణాలు చేపడితే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. భవన అనుమతులు ఎలా అయితే వస్తాయో అలానే నిర్మాణాలు చేపట్టాలని బిల్డర్లకు నిర్మాణదారులకు సూచించారు. అనుమతిలో సూచించిన విధంగా రోడ్డుకు సెట్ బ్యాక్ చేస్తూ నిర్మాణాలు చేసినట్లయితే వాళ్ల గృహాలు సక్రమంగా ఉంటాయని అన్నారు. నాగారం ప్రధాన రహదారి అయిన మహేష్ బాలాజీ స్వీట్ హౌస్ ని అక్రమ నిర్మాణం అనేసి ఫిర్యాదులు రావడంతో కూల్చివేతలు చేయడం జరిగిందని అన్నారు. మరల అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లయితే అక్రమ నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేసినట్లయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బాల మల్లేశం, వెంకటేష్, బిక్షపతి తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ఆలోచనలను అలవరచుకోవాలి

- మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన సదస్సు
- విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్





**మద్దూర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** భావిభారత పౌరులైన విద్యార్థులు వైజ్ఞానిక ఆలోచనను అలవర్చుకోవాలని, నిజజీవితంలో వినియోగించాలని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ అన్నారు. విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో సైన్స్ మహోత్సవం పేరుతో తెలంగాణలోని పలు జిల్లాలలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం పేదిరిపాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, విద్యార్థులను ఉద్యేశించి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో సైన్స్ ఎంత అభివృద్ధి చెందుతుందో అంతే స్థాయిలో ప్రజలలో మూఢ నమ్మకాలు కూడా పెరుగుతున్నాయన్నారు. ఈ మూఢనమ్మకాలు పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిలో పెరుగుతుండటం విచారకరమన్నారు. ఈ దయ్యాలు, భూతాలు కూడా పేదలకే పడతాయి తప్ప డబ్బున్న వారికి పట్టవని అన్నారు. ప్రభావం మహిళలపై అధికంగా ఉందని వాటిని నిర్మూలించడమే విజ్ఞాన దర్శని ప్రధాన లక్ష్యమన్నారు. ఆ దిశగానే నేడు విజ్ఞాన దర్శని అడుగులు వేస్తుందని తెలిపారు. అయితే ఫిబ్రవరి సైన్స్ రంగానికి చాలా ప్రాముఖ్యత కలిగిన నెల అన్నారు. ఈ నెలలోనే జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28న ఉందన్నారు. సృష్టి సిద్ధాంతం రాజ్యమేలుతున్న కాలంలో జీవపరిణామాన్ని ప్రతిపాదించిన దార్విన్ జన్మించిన నెల, భూకేంద్ర సిద్ధాంతాల అందరూ నమ్ముతున్న కాలంలో సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని చెప్పిన కోపర్నికస్ జన్మించిన నెల. ఆ సిద్ధాంతాన్ని ప్రచారం చేసి ప్రయోగాత్మకంగా అనేక ప్రతిపాదనల నిగ్గు తేల్చిన గెలీలియో జన్మినించిన నెల, లక్షల సంవత్సరాలు చికట్లో మగ్గిన మానవాళికి బల్బ్ కనిపెట్టి వెలుగులు అందించిన ఎడిసన్ జన్మించిన నెల, రసాయనిక విజ్ఞానికి మూలమైన పీరియాడిక్ టేబుల్ రూపకర్త డిమిత్రిష్ మెండలీవ్ జన్మించిన నెల, దేశంలో సైన్స్ అభివృద్ధికి కృషి చేసిన శాంతిస్వరూప్ భట్నాగర్ జన్మించిన నెల, అన్నింటికి మించి సత్యాన్వేషణ కోసం మతోన్మాదుల చేతుల్లో ఆహుతైన బ్రూనో అమరత్వం చెందిన నెల, భారత దేశానికి, భారతీయుడిగా ఎకైక నోబెల్ బహుమతి తెచ్చిపెట్టిన రామన్ ఎఫెక్ట్ను సి.వి. రామన్ ప్రకటించిన నెల. అందుకే విజ్ఞానదర్శిని ఈ నెలను సైన్స్ మాసోత్సవంగా సెలబ్రేట్ చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. దేశంలో సైన్స్ను, సైంటిఫిక్ టెంపర్ను దెబ్బతీస్తున్న పాలకులు రాజ్యమేలుతున్న తరుణంలో వైజ్ఞానిక ధృక్పథాన్ని ప్రచారం చేయడమే విజ్ఞాన దర్శిని లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యంత జనాభా కలిగిన దేశాల జాబితాల్లో మన దేశం మొదటి చోటు దక్కించుకోబోతుందని తెలిపారు. అయితే ఇంత జనాభా ఉన్న మన దేశానికి సైన్స్ రంగంలో భారత దేశానికి భారతీయుడు తెచ్చిన నోబెల్ బహుమతి ఒక్కటి మాత్రమే ఉండటం చాలా బాధాకరమని అందులో కూడా స్వాతంత్ర్యం తరువాత రాకపోవడం గమనార్హమన్నారు. ప్రపంచం మొత్తం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుంటే మనం మాత్రం మూడనమ్మకాల వైపు పరిగెత్తడం శోచనీయమని, మూఢనమ్మకాలను వదిలి విజ్ఞానం వైపు ప్రయాణించాలని విద్యార్థులకు ప్రజలకు పిలుపు నిచ్చారు. మద్దూర్ మండల విద్య అధికారి బలకిష్టప్ప, రిటైడ్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కస్తూరి బాలికల పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాటి కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని వారి బృందం పాఠశాలలో, గ్రామాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు, యువత, ప్రజలకు సైన్స్ పట్ల అవగాహన కల్పించడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి అంశాలు ఎవరు సహజంగా చెప్పరు. కానీ విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ ఎన్నో సంవత్సరాలుగా ఉభయ రాష్ట్రాలలో తిరుగుతూ అనేక మందిని చైతన్య పరుస్తూ నిరంతరం ఇదే పనిగా చేయడం ఈరోజు మా పాఠశాలకు మా గ్రామానికి రావడం చాలా ఆనందకరం అని అన్నారు. తదనంతరం విజ్ఞాన దర్శిని బృందం మంటలు మింగడం, ఒంటికి మంటలు, రాసుకోవడం గాలిలో దయ్యం, గాజు పెంకులపై నడక ఇలా అనేకమైన మహిమలను ప్రదర్శించి వాటి గుట్టును వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శని రాష్ట్ర నాయకులు శోభారాణి, మహమ్మద్ అలీ, పద్మ, విష్ణు, వర్ధన్, కనకప్ప, స్థానిక గ్రామ నాయకులు భరత్ కుమార్, అశోక్, డి.శ్రీనివాస్, ఎల్లప్ప, సి.అంజి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రీ వర్సిటీ, ఇండో క్లైమేట్ సెన్స్ మధ్య ఒప్పందం

**నేలలోని పోషకాల స్థాయిని గుర్తించే సెన్సార్లపై కలిసి పని చేసేందుకు అవగాహన**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కు చెందిన ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ల మధ్య గురువారం ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. రాజేంద్రనగర్ లోని పిజెటిఏయు ఆవరణలోని అగ్రి హబ్ కార్యాలయంలో ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్. విద్యాసాగర్,ఇండో క్లైమేట్ సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి రామచంద్రులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసి, ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. నేలలోని పోషకాల స్థాయిలని గుర్తించే సెన్సార్లపై కలిసి పని చేసేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం,సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్మెంట్ సంచాలకులు డాక్టర్ వాణి, నేలల ఆరోగ్యం, యాజమాన్యం విభాగాధిపతి డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఫెన్సింగ్ పోటీలకు గన్నవరం విద్యార్థులు



**గన్నవరం, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** జాతీయ స్థాయి యస్ జిఎఫ్ అండర్ 19 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ కు ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి వి. రవి కాంత గురువారం పత్రికలకు తెలిపారు. ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ అండర్-19 పోటీలలో అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన ఏ. రెహాన్ ఇప్పి విభాగంలో, పి. కీర్తిశ్రీ ఫోయిల్ విభాగంలో కృష్ణా జిల్లా నుండి పాల్గొన్న వీరు ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు పాట్నాలో జరుగబోయే జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు. ఈ జట్టు శుక్రవారం 7వ తేదీ విజయవాడ నుండి బయలుదేరి పాట్నా వెళుతున్నట్లు రవికాంత తెలిపారు. చక్కటి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రెహాన్, కీర్తి శ్రీ లను వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజును రవికాంత అభినందించారు. కాగా రెహాన్ గన్నవరం వి.కే.ఆర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కీర్తి శ్రీ గన్నవరం హై స్కూల్ ప్లస్ లో ద్వితీయ సంవత్సరం చదువుతుంది.

## తీన్మార్ మల్లన్న శవయాత్ర నిర్వహించిన రెడ్డి సంఘం నేతలు



**అదిలాబాద్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మకు పాడే కట్టి, డప్పు కొడుతూ శవయాత్ర చేసిన రెడ్డి సంఘం నాయకులు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌట(బి) గ్రామంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మకు పాడే కట్టి, డప్పు కొడుతూ శవయాత్ర నిర్వహించారు.

## బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ భవనం ప్రారంభం





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని, మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గండిపేట మండలం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మించిన నూతన కార్పొరేషన్ భవనాన్ని గురువారం మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా హిమాయత్ సాగర్ వద్ద నిర్మించిన వాటర్ ఫిల్టర్ గ్రేడ్స్ను వారు ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్ భవనాన్ని ప్రారంభించి, అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి శ్రీధర్ బాబు,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి వడ్డీలు చెల్లిస్తుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుతామన్నారు. బండ్లగూడ జాగిర్లో నిర్మించిన డబుల్ ఇండ్లను త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్, మండలాల రెవెన్యూ అధికారులు,జాగిర్ మాజీ పాలకవర్గం నేతలు పార్టీ నేతలు మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ ఉప్పాల హారికకు జాతీయ అవార్డు

**అభినందనలు తెలిపిన జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి**



**గన్నవరం, ఫిబ్రవరి 6 (నిఘా న్యూస్):** జాతీయ స్థాయిలో అకౌంట్స్ అత్యుత్తమంగా నిర్వహించిన కృష్ణ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక ఢిల్లీలో అవార్డు అందుకోవడాన్ని అభినందిస్తూ గన్నవరం జడ్పీటీసి అన్నవరపు ఎలిజబెత్ రాణి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గన్నవరం జడ్పీటీసీ ఎఇ రాణి మాట్లాడుతూ ప్రజా పరిషత్ చైర్మన్ గా ఉప్పాల హారిక, చిన్న వయసులో అంత పెద్ద బాధ్యత తీసుకొని జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిన సందర్భంగా ఆమెకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్లో ఇంకా జిల్లాను అభివృద్ధి చేసి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

# గాంధీభవన్‌లో మోడీ దిష్టి బొమ్మ దహనం





**బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిన తీరును నిరసిస్తూ ధర్నా**

**నాంపల్లి, జనవరి 6 (నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపిన వివక్షకు నిరసనగా యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ ఆదేశాల మేరకు గురువారం గాంధీ భవన్ లో మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్న మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసన దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు.

ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దొంగ హామీ ఇచ్చి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్, నేడు దేశ యువతను మత్తుకు బానిసలుగా చేస్తూ నిరుద్యోగులకు టోపీ పెడుతున్నారని మోడీ సర్కార్‌పై మండిపడ్డారు. అదేవిధంగా పార్లమెంట్లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టి పక్క రాష్ట్రాలకు నిధులు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్న బిజెపి ఎంపీలు ఉన్నా కూడా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం చిల్లి గవ్వ కూడా విడుదల చేయక పోవడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురాలేని కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు పదవిలో ఉండి కూడా దండగే అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై చూపిన వివక్షకు కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు స్పందించకపోతే హైదరాబాద్ రోడ్లమీద తిరగనీయకుండా ఎక్కడికక్కడ యువజన కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర కార్యదర్శులు, హైదరాబాద్, ఖైరతాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు పూర్తి కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com